# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 158, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 27 - ఆగష్టు - 2025


భారత్‌పై అదనంగా మరో 25 శాతం సుంకాలు..

## అమెరికా నోటీసు జారీ



కొత్త సుంకాలు ఆగస్టు 27న

అర్ధరాత్రి 12:01 నుండి అమల్లోకి

అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా

హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం జారీ

ఆగస్టు 6న సంతకం చేయబడిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు 14329ని సుంకాలు

2లో

"వివిధ వర్గాల వారిపై వ్యాఖ్యలు

## చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి"

నిషేధిత ప్రసంగాలకు ప్రాథమిక హక్కులు వర్తించవు



ఇన్‌ఫ్లుయెన్సర్ల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్య

మనసు నొప్పించిన స్థాయి కంటే పశ్చాత్తాప స్థాయి ఎక్కువగా ఉండాలని స్పష్టం

2లో

పుస్తకాలు పట్టుకున్న చేతులకు

## ఇప్పుడు గాయాల గుర్తులు మిగిలాయి

'బీజేపీ నియంతృత్వం చూడండి... దేశంలో దుండగులు బహిరంగంగా రాజ్యమేలుతున్నారు



స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) పరీక్షల్లో అవకతవకలపై నిరసన తెలుపుతున్న అభ్యర్థులపై లాఠీఛార్జి

2లో

దేశ స్వప్రయోజనాల విషయంలో

## వెనక్కి తగ్గేది లేదు

'ఆర్థిక' సమస్యకు పరిష్కారం కనుగొంటాం

భారం పెరిగినా భరిస్తాం కానీ...

స్వప్రయోజనాలను పణంగా పెట్టం

అమెరికా 50% టారిఫ్‌లపై మోదీ స్పష్టీకరణ



అహ్మదాబాద్: అధిక పన్నుల భారం మోపినా భరిస్తాంగానీ దేశ స్వప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ తెగేసి చెప్పారు. భారతీయ ఉత్పత్తులపై ఆగస్ట్ 27వ తేదీ నుంచి అమెరికా మోపిన 50 శాతం దిగుమతి టారిఫ్ భారంగా మారనున్న నేపథ్యంలో ప్రధాని స్పందించారు. సొంతరాష్ట్రంలో పర్యటన ఆరంభించిన ప్రధాని మోదీ మిగతా..2లో

# బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో మేధోమథనం

### సమాంతర సమరం

- ఇటు పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు
- అటు సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం
- ఒకేసారి చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, సింఘ్వీలతో మంతనాలు
- వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి, మంత్రుల భేటీ
- బిహార్‌కు రేవంత్, మంత్రుల బృందం



న్యూఢిల్లీ, : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ప్రభుత్వం స్పష్టతకు వచ్చింది. రాజకీయ పోరాటంతో పాటు న్యాయ పోరాటం సైతం చేయాలని నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఈ అంశంపై వేసిన మంత్రుల కమిటీ సోమవారం ఢిల్లీకి చేరుకున్నారు. సాయంత్రం న్యాయ నిపుణుడు, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ సింఘ్వీతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీనియర్ నేతలు కేశవరావు, వి.హనుమంతరావు, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్రి అనిల్



భేటీ అయ్యారు. కుల గణనపై నిపుణుల కమిటీ చైర్మన్, ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, మిగతా..2లో



## ఖైరతాబాద్ గణేశుడి తొలి పూజలకు సీఎం, గవర్నర్

ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి ఆహ్వానించిన ఉత్సవ కమిటీ..

హైదరాబాద్/ఖైరతాబాద్,: ఖైరతాబాద్‌లో విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ముస్తాబైన స్వామి వారికి చవితి పండుగ రోజున తొలి పూజలను సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సైతం పూజలకు హాజరు కానున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎంను ఆయన నివాసంలో కలి'ట ఆహ్వాన పత్రికను అందజేశారు. తొలిరోజు పూజలకు హాజరవుతానని సీఎం హామీ ఇచ్చినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

అమిత్ షా ప్రకటనపై 18 మంది

## మాజీ న్యాయమూర్తుల ఆక్షేపణ

వ్యక్తిగతంగా అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం మానాలని వారు హితవు పలికారు



రాజకీయ పదవిలో ఉన్న వ్యక్తి పక్షపాతంతో కూడుకున్న వ్యాఖ్యలు చేయడం న్యాయమూర్తులపై చెడు ప్రభావం చూపుతుంది

2లో



2లో

## ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- విద్యాభివృద్ధికి ప్రైవేటు సంస్థలు కలిసి రావాలి
- మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం ఉంటుంది
- రాబోయే 50, 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రజా ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోంది



2లో

### ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు.. 'కాళేశ్వరం' నివేదికపై చర్చ!

- సభ ముందుకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ కాళేశ్వరం నివేదిక
- ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- అసెంబ్లీలో చర్చించాకే కాళేశ్వరం అవకతవకలపై చర్యలని కోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

## ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్

మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్

ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా

గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోంది

13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయి



అమరావతి: మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురువుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. మిగతా..2లో

### నేడు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం!

బలపడుతున్న ఉపరితల ఆవర్తనం

ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో వర్షాలు



ఉపరితల ఆవర్తనంతో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాలు

2లో

# మండలానికో 'జన ఔషధి' స్టోర్...

- ★ బీసీ యువతకు ఉపాధి: సీఎం చంద్రబాబు నిర్ణయం
- ★ వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ★ అధికారులకు కీలక ఆదేశాలు
- ★ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా విస్తరణ
- ★ ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక
- ★ కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం
- ★ యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు, యూనివర్సిటీ ఏర్పాటు యోచన



అమరావతి: రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచరోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. మిగతా..2లో

## దేశ ప్రజలకు ప్రధాని మోడీ సంచలన పిలుపు



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి దేశ ప్రజలకు కీలక పిలుపును ఇచ్చారు. గతంలో స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, కరోనా సమయంలో దేశ పౌరులకు ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు విజయవంతం అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇతర దేశాలు భారత్ పై పెద్ద ఎత్తున ట్యాక్సులు వేస్తుండడంతో.. భారత ప్రజలు కేవలం స్వదేశీ వస్తువుల ను మాత్రమే కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు దేశంలోని ప్రతి పౌరుడు ఒక విదేశీ వస్తువను తన ఇంట్లోకి తీసుకెళ్లకుండదని సంకల్పం తీసుకోవాలని అన్నారు. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు సైతం తమ షాప్‌లలో కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే అమ్ముతామని బోర్డులు పెట్టాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. అలాగే మేక్ ఇన్ ఇండియా , ఆత్మనిర్భర్ భారత్ మన దేశం బలమని, ఈ స్వదేశీ ఉద్యమం భారత దేశ భవిష్యత్తుకు భరోసానిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోడీ.. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశ ప్రజలకు సందేశాన్ని పంపారు.

# ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్

మొదటి పేజి తరువాయి

స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైన మేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..'ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పిస్తే.. ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుంది.' అని సీఎం చెప్పారు. 'స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అవసరం ఉంటేనే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా సరే.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి... వారికి చేయూత అందివ్వడానికే స్త్రీ శక్తి పథకం ప్రారంభిస్తున్నామని మహిళలకు చెప్పాను. ఆ మేరకు మహిళలు కూడా సహకరిస్తున్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని... దానికి అనుగుణంగా వ్యవహరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు సహకరించిన విధంగానే మహిళలు భవిష్యత్తులోనూ సహకరించాలని కోరుతున్నాను. ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులు సహకరించాలి. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే.. మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మరింత మేలు ప్రజలకు, మహిళలకు చేకూర్చగలం.' అని చంద్రబాబు వివరించారు. 'స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య ఎంత మేరకు పెరిగిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు ప్రయాణిస్తే.. 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారని.. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు వివరించారు. అలాగే స్త్రీ బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. లైవ్ ట్రాకింగ్ విధానం అమల్లోకి వస్తే.. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్ష సందర్భంగా ఆర్టిక్యులేటెడ్ ఈ - బస్సులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ తరహా బస్సులు ప్రస్తుతమున్న సాధారణ బస్సులకు... మెట్రో రైలుకు మధ్య మిడిల్ లెవెల్ ట్రాన్స్ పోర్టు వ్యవస్థగా ఉంటాయని అధికారులు వివరించారు.

# ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదికపైనే ప్రధానంగా చర్చ జరగనుండటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణ సందర్భంగా, అసెంబ్లీలో నివేదికపై చర్చ జరిపిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరఫున కోర్టుకు స్పష్టం చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఒకవేళ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

## దేశ స్వప్రయోజనాల విషయంలో
# వెనక్కి తగ్గేది లేదు

సొంతరాష్ట్రంలో పర్యటన ఆరంభించిన ప్రధాని మోదీ రూ.5,477 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత రెండు కిలోమీటర్ల మేర రోడ్‌షో నిర్వహించారు. తర్వాత అహ్మదాబాద్‌లోని నికోల్ ప్రాంతంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. " రైతులు, పశుపోషకులు, చిన్నతరహా పరిశ్రమల ప్రయోజ నాలే భారత్‌కు ముఖ్యం. అదనపు టారిఫ్‌ల పేరిట మాపై పెనుభారం మోపినా భరిస్తాం. అంతేగానీ స్వప్రయోజనాలను పణంగా పెట్టబోం" అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ భారత్‌పై విదేశీ ప్రభావాన్ని మోదీ ప్రధా నంగా గుర్తు చేశారు. " ప్ర పంచ దేశాల్లో నేడు రాజకీ యాలు పూర్తిగా ఆర్థిక ప్రయోజనాల చుట్టూతా తిరుగుతున్నాయి. అయినా సరే నేను మహాత్మా గాంధీజీ చూపిన స్వదేశీ వస్తువులకు పట్టం కట్టాలనే బాటలోనే పయనిస్తున్నా. అందుకే చిన్నపరిశ్రమలు, కర్షకులు, పశుపోష కులకు నేనొక్కటే చెప్పదల్చు కున్నా. మీ ప్రయోజ నాలే నాకు సర్వోన్నతం. మీ ప్రయోజనాల విష యంలో మా ప్రభుత్వం ఏమాత్రం పట్టు సడలించదు. మాపై ఎంతటి ఒత్తిడి పడినా సరే మేం భరిస్తాం. మీ ప్రయోజనాలకు భంగం కల్గకుండా చూసుకుంటాం" అని మోదీ అన్నారు.

చక్రధారి, చరఖాధారి బాటలో..

"దుష్టశిక్షణ, శిష్టరక్షణ, శక్తిసామర్థ్యాలకు, పరి రక్షణకు మారుపేరైన సుదర్శన చక్రధారి అయిన మోహన్ కృష్ణ భగవానుడు, ఛరఖాధారి అయిన మోహన్ మహాత్మా గాంధీ చూపిన అడుగుజాడల్లో భారత్ పయనిస్తోంది. నూలు వడికే రాట్నం చక్రంతో గాంధీజీ స్వాతంత్రోద్యమాన్ని ఉరకలెత్తించారు. పహల్గాంలో ఉగ్ర ముష్కరుల పాశవిక దాడికి దీటుగా బదులిస్తూ భారత సైనికుల తెగువ, ధైర్య సాహసాలకు దర్పణమే ఆపరేషన్ సిందూర్" అని మోదీ అన్నారు.

కాంగ్రెస్‌పై విమర్శల జడి

"60 నుంచి 65 ఏళ్లపాటు భారత్‌ను పాలించిన కాంగ్రెస్ కూడా 'దిగుమతి స్కామ్'లకు పాల్పడి భారత్‌ను పరాయి దేశాలపై సరుకుల కోసం ఆధారపడేలా మార్చేసింది. పరాధీనంగా మార్చేసి బాపూజీ కీలక ఉపదేశమైన స్వదేశీ మంత్రాన్ని కాంగ్రెస్ మంటగల్పింది. గాంధీజీ పేరు చెప్పుకుని తిరిగే కాంగ్రెస్ పెద్దలు ఆయన సూచించిన స్వచ్ఛత, స్వదేశీ పదాలను గాలికొదిలేశారు" అని మోదీ విమర్శించారు.

## కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా...
# పీసీసీ చీఫ్ ఒక గజినీ: బండి సంజయ్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమని, కరీంనగర్‌తో పాటు 8 నియోజకవర్గాల ప్రజలను అవమానించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వ్యక్తి దొంగ ఓట్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "గతంలో నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పుడు, ఒక బీసీగా స్పందించానని చెప్పిన మహేశ్ గౌడ్, ఇప్పుడు నేను బీసీని కాదని చెప్పడం విడ్డూరం. ఆయన్ను చూస్తే నాకు గజినీ సినిమా గుర్తుకొస్తోంది" అంటూ ఎద్దేవా చేశారు. దొంగ ఓట్ల గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, జగిత్యాలలో జరిగిన ఓట్ల చోరీ గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. "మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, పెంచుతామన్న పింఛన్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, స్కూటీలు ఎక్కడికి పోయాయి రేవంత్ రెడ్డి?" అని నిలదీశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ నేతలను రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు నయా పైసా కూడా విడుదల చేయలేదని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లోని కొన్ని మైనారిటీ ఇళ్లలో ఒక్కో ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం కోసం బీజేపీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. "భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోయారు? హిందూ పండుగలకు గుళ్లలో సౌండ్ పెట్టొద్దని చెప్పడం దుర్మార్గం" అని మండిపడ్డారు. యూపీఏ హయాంలోనే దేశంలోకి రోహింగ్యాలు పెద్ద ఎత్తున ప్రవేశించారని, టోపీలు పెట్టుకుని డ్రామాలు ఆడేది కాంగ్రెస్ నేతలేనని ఆయన విమర్శించారు.

## భారత్‌పై అదనంగా మరో 25 శాతం సుంకాలు..
# అమెరికా నోటీసు జారీ

భారతదేశం నుండి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తూ అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసు జారీ చేసింది. కొత్త సుంకాలు ఆగస్టు 27న అర్ధరాత్రి 12:01 నుండి అమల్లోకి వస్తాయి. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం జారీ చేసిన ఈ నోటీసులో, ఆగస్టు 6న సంతకం చేయబడిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు 14329ని సుంకాలు అమలు చేస్తున్నాయని పేర్కొంది. "రష్యన్ ఫెడరేషన్ ప్రభుత్వం అమెరికాకు చేస్తున్న బెదిరింపులకు" ప్రతిస్పందించాలని ఆ ఉత్తర్వు యూఎస్ ఏజెన్సీలను ఆదేశించింది. ఆ విధానంలో భాగంగా భారతదేశం కొత్త సుంకాలకు లక్ష్యంగా పెట్టుకుంది. నోటీసు అనుబంధంలో జాబితా చేయబడిన విస్తృత శ్రేణి భారతీయ ఉత్పత్తులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. గడువు ముగిసిన తర్వాత ఉపయోగం కోసం వచ్చే లేదా గిడ్డంగులనుండి బయటకు తీసుకెళ్లే ఏవైనా వస్తువులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. ఒప్పందం కుదరకపోతే రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై అదనపు సుంకాలు విధించవచ్చని లేదా మాస్కోపై అదనపు ఆంక్షలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సంకేతాలిచ్చారు. ఎటువంటి పురోగతి సాధించకపోతే రాబోయే వారాల్లో "చాలా పెద్ద పరిణామాలు" ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇప్పటివరకు, చైనాతో సహా రష్యన్ చమురు కొనుగోలుదారులపై ఇలాంటి చర్యలను విధించకుండా అమెరికా తప్పించుకుంది. ఈ ఏడాది ఆగస్టులో, ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు, భారతదేశం నుండి వచ్చే వస్తువులపై మొత్తం సుంకాన్ని 50 శాతానికి పెంచారు, న్యూఢిల్లీ రష్యా చమురు కొనుగోలును కొనసాగించినందుకు జరిమానాగా. భారత అధికారులు ద్వితీయ సుంకాలు అని పిలవబడే వాటిని "అన్యాయం, అసమంజసమైనవి" అని విమర్శించారు. అదే సమయంలో శాంతి చర్చలలో పురోగతి పెరిగిన సుంకాల అవసరాన్ని తొలగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి తాను చేయగలిగినదంతా చేస్తామని భారతదేశం పునరుద్ఘాటించింది. మొత్తం సుంకాలను 50 శాతానికి పెంచిన అమెరికా చర్యను "చాలా దురదృష్టకరం" అని అభివర్ణించింది. వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని లెక్క చేయకుండా తన ప్రభుత్వం ఒక మార్గాన్ని కనుగొంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం అన్నారు. "ఎంత ఒత్తిడి వచ్చినా, దానిని తట్టుకునే శక్తిని పెంచుకుంటూనే ఉంటాం. నేడు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ గుజరాత్ నుండి చాలా శక్తిని పొందుతోంది. దీని వెనుక రెండు దశాబ్దాల కృషి ఉంది..." అని అహ్మదాబాద్‌లో జరిగిన ఒక బహిరంగ ప్రసంగంలో ప్రధాని మోదీ అన్నారు.

## "వివిధ వర్గాల వారిపై వ్యాఖ్యలు
# చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి"

దిల్లీ: వ్యాపార, నిషేధిత ప్రసంగాలు ప్రాథమిక హక్కుల పరిధిలోకి రావని సుప్రీంకోర్టు పేర్కొంది. దివ్యాంగులు, అరుదైన జన్యుపరమైన రుగ్మతలతో బాధపడుతోన్న వారిని అపహాస్యం చేసేలా మాట్లాడిన ఐదుగురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ షోలలో, పాడ్‌కాస్ట్‌లలో బేషరతుగా క్షమాపణలను ప్రసారం చేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ ధర్మాసనం ఆదేశించింది. మనసు నొప్పించిన స్థాయి కంటే పశ్చాత్తాప స్థాయి ఎక్కువగా ఉండాలని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమ వేదికలపై దివ్యాంగులను అపహాస్యం చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లకు జరిమానా విధించే అంశాన్ని తదుపరి విచారణ సమయంలో పరిశీలిస్తామని వెల్లడించింది. "వివిధ వర్గాల వారిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి" అని ధర్మాసనం సూచించింది. ఈ ఒక్క ఉదంతానికే పరిమితం కాకుండా భవిష్యత్తు సవాళ్లను దృష్టిలో ఉంచుకొని సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి పరిహాసాలను నిరోధించేందుకు కేంద్రం నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించింది.

## పుస్తకాలు పట్టుకున్న చేతులకు
# ఇప్పుడు గాయాల గుర్తులు మిగిలాయి

న్యూఢిల్లీ: బీజేపీ ప్రజాస్వామ్యాన్నే కాదు.. మొత్తం వ్యవస్థనే అపహాస్యం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) పరీక్షల్లో అవకతవకలపై నిరసన తెలుపుతున్న అభ్యర్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. న్యాయం కోసం నెలలుగా పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు శనివారం రాత్రి దాడి చేయగా.. చాలా మంది గాయపడ్డారు. కవర్ చేయడానికి వచ్చిన మీడియానూ అడ్డుకున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీనిపై కేజ్రీవాల్ స్పందించారు. 'అభ్యర్థుల చెప్పేది వినడానికి బదులుగా, రాత్రి చీకటిలో వారిని లాఠీలతో కొట్టారు. ఊహించుకోండి... నిన్న పుస్తకాలు పట్టుకున్న చేతులకు ఇప్పుడు గాయాల గుర్తులు మిగిలాయి'అని ఆయన ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 'బీజేపీ నియంతృత్వం చూడండి... దేశంలో దుండగులు బహిరంగంగా రాజ్యమేలుతున్నారు. బీజేపీని ప్రశ్నించే వారిపై లాఠీ ఛార్జీలు ఝుళిపించి నోరు మూయిస్తున్నారు. ఎవరినైనా అరెస్టు చేసి జైలులో పెట్టవచ్చు, ఏ చట్టాన్నైనా వారు కోరుకున్నప్పుడల్లా మార్చవచ్చు. ఎవరైనా బీజేపీకి ఓటు వేయకపోతే, వారి ఓటు తీసేస్తారు'అని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ.. మంత్రిత్వ శాఖలు, విభాగాలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలోని వివిధ పోస్టులకు నియామక పరీక్షలను నిర్వహించే ఒక చట్టబద్ధమైన సంస్థ. జూలై 24 నుంచి ఆగస్టు 1 మధ్య 142 నగరాల్లోని 194 కేంద్రాల్లో 13 ఫేజుల్లో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షల మంది హాజరయ్యారు. అయితే.. ఆకస్మిక రద్దులు, సాఫ్ట్‌వేర్ క్రాష్‌లు, బయోమెట్రిక్ ధ్రువీకరణలో వైఫల్యాలు, తప్పుడు సెంటర్ కేటాయింపుల వంటి సమస్యలతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యలపై ఢిల్లీ అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. వేలాది మంది ఆశావహులు వీధుల్లోకి వచ్చారు. సోషల్ మీడియాలోనూ నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరీక్ష ఫలితాలను రద్దు చేయాలని, తిరిగి పరీక్ష నిర్వహించాలని, అక్రమాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

హైదరాబాద్: విద్యా రంగ అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు ప్రభుత్వంతో కలిసి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేట్ సంస్థ విద్యా రంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ పుస్తకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం ఉంటుందన్నారు. రాబోయే 50, 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రజా ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోందని తెలిపారు. యవత కోసం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్‌ను రూపొందించామని తెలిపారు. కోఠి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని భట్టి వివరించారు.

# నేడు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం!

అమరావతి : వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం బలపడనుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ఆవర్తనంతో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాలు పడుతుండగా మరో మూడు రోజులు అవి కొనసాగుతాయని పేర్కొంది. దీంతోపాటు కోస్తాంధ్ర, రాయలసీమల్లోనూ అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. శ్రీకాకుళం జిల్లా నందిగం మండలం మదనపురంలో 3.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అదే మండలంలోని నందిగంలో 2.7 సెంటీమీటర్ల వర్షం పడింది. పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురం, శ్రీకాకుళం జిల్లా పాలకొండలో రెండు సెంటీమీటర్ల వర్షం కురిసింది. వచ్చే మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది. బుధవారం విశాఖపట్నం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున ఈ నెల 27 వరకూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ అధికారులు హెచ్చరించారు.

## అమిత్ షా ప్రకటనపై 18 మంది
# మాజీ న్యాయమూర్తుల ఆక్షేపణ



దిల్లీ: 2011నాటి 'సల్వాజుడుం' తీర్పునకు సంబంధించి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాచేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని 18 మంది విశ్రాంత న్యాయమూర్తులు సోమవారం పేర్కొన్నారు. వ్యక్తిగతంగా అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం మానాలని వారు హితవు పలికారు. మావోయిస్టులపై పోరాటంలో గిరిజన యువకుల్ని ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించుకున్న "సల్వాజుడుం" దళం.. చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమైనదని.. దాన్ని రద్దుచేయాలని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్.ఎస్.నిజ్జర్‌తో కూడుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం 2011 జులైలో తీర్పునిచ్చింది. ఆ తీర్పుపై దేశంలోనే ఉన్నతమైన రాజకీయ పదవిలో ఉన్న వ్యక్తి పక్షపాతంతో కూడుకున్న వ్యాఖ్యలు చేయడం న్యాయమూర్తులపై చెడు ప్రభావం చూపుతుందని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ మదన్ బి.లోకుర్ తదితరులతో కూడిన 18 మంది న్యాయమూర్తుల బృందం పేర్కొంది. వివిధ హైకోర్టుల్లో పనిచేసి రిటైరైన న్యాయమూర్తులు సి.ప్రవీణ్ కుమార్, ఎ.గోపాల్ రెడ్డి తదితరులతో పాటు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు ముగ్గురు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో మేధోమథనం



ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, ఈరావత్రి అనిల్, వినయ్ కుమార్ కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని, అంతకంటే ముందు రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించిన అంశంపై ఇరువురితో చర్చించారు. బీసీలకు రిజర్వేషన్ల అమలు అధికారికంగా చేసే వెసులుబాటు లేకపోతే ఏ విధంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి? పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తే ఎలా ఉంటుంది? అనే అంశంపై చర్చించారు. రాష్ట్రపతి, గవర్నర్ కాలయాపనపై సుప్రీంను ఆశ్రయిస్తే? విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మార్చి 17న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులూ ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్దనే పెండింగ్‌లో ఉండటంపై చర్చించారు. రాష్ట్రపతి, గవర్నర్‌ల కాలయాపనపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఎలా ఉంటుందని సింఘ్వీతో చర్చించారు. రాష్ట్రాలు పంపిన బిల్లులపైన 90 రోజుల్లోగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్ బీసీ రిజర్వేషన్ల బిల్లులకూ వర్తిస్తుందా? అనే అంశంపైనే ప్రధానంగా చర్చించారు. సుప్రీంకోర్టుకు వెళితే ఆ కారణం చూపి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు హైకోర్టును గడువు కోరే అవకాశం పైనా చర్చలు జరిగాయి. సభలో బీసీ బిల్లులపై తీర్మానం పెట్టి ఆమోదించి, దాని ఆధారంగా జీవో తేవొచ్చా అనేదీ చర్చించారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో స్థానిక ఎన్నికలపై ముందుకు వెళుతూనే బిల్లుల ఆమోదం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించడం అనేదే ఖాయంగా కనిపిస్తోంది. ఆగస్ట్ 28 లోగా మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి. 29న మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలి. ఢిల్లీలో సోమవారం సమావేశంతో ఈ అంశంపై ఏం చేయాలన్న దానిపై స్పష్టత వచ్చినట్లు సమాచారం.

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టి భేటీ

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టి, ఉత్తమ్, పొంగులేటి, పొన్నం భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, మంత్రివర్గ విస్తరణ, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికపై చర్చించారు. మంగళవారం ఉదయమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు బిహార్ వెళ్లనున్నారు. రాహుల్‌గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మంత్రులు పాల్గొంటారు.

# మండలానికో 'జన ఔషధి' స్టోర్...



జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగుమం అయ్యింది.

రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ధి కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన

వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు

45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం'

'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి

పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# వర్కుట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ భరోసా కార్యక్రమం

### -ముఖ్య అతిథిగా ఎం పీ డీ వో జి జలంధర్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుట్ పల్లి ప్రాదమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో చేపట్టిన అమ్మ భరోసా కార్యక్రమంలో సంగం మరియు వర్కుట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్పెషల్ ఆఫీసర్ గా జి జలంధర్ రెడ్డి,ఎం పీ డీ ఓ హాజరై,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు తప్పని సరిగా ప్రభుత్వ దావఖానాలో డెలివరీ చేయించుకోవాలని,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పౌష్టికహారం తీసుకోవాలి అని తెలిపారు.సంగెం గ్రామములో గంగవరపు భవాని, గర్భిణీ స్త్రీ ఇంటిని సందర్శించి తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో వీరితోపాటు శ్రీమతి డాక్టర్ జ్యోతి, వెంకటరమణ,హెచ్ ఇ ఓ,పంచాయతీ కార్యదర్శి,ఏ ఎన్ ఎం లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే మన మొదటి ఇంజనీర్లు మరియు డాక్టర్లు

### డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్, పి.ఆర్.ఓ,

### చైతన్య భారతి సాంకేతిక విజ్ఞాన సంస్థ, హైదరాబాద్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ప్రకృతి మనకు ఇచ్చిన అత్యంత విలువైన బహుమతుల్లో చెట్లు అగ్రగణ్యమైనవి. అవి మనకు కేవలం ఆక్సిజన్ లేదా నీడ మాత్రమే ఇవ్వవుబీ మన పర్యావరణాన్ని సుస్థిరంగా నిలబెట్టే ఇంజనీరింగ్ అద్భుతాలు, మన ఆరోగ్యాన్ని సంరక్షించే సహజ వైద్యులు కూడా అవే. అందుకే చెట్లను నేను “మన మొదటి ఇంజనీర్లు, మన మొదటి డాక్టర్లు” అని చెప్పవచ్చు. చెట్లు ప్రకృతిలోని అద్భుత ఇంజనీర్లు చెట్లు పెరిగే విధానం మనకు ఎంతో నేర్పుతుంది. చెట్లు ముందుగా తమ వేర్లను భూమిలో బలంగా పాతుకుని, ఆ తర్వాతే తమ కాండాన్ని పైకి పెంచుకుంటాయి. ఇదే మన సివిల్ ఇంజనీరింగ్‌కు పునాది. ఒక భవనం నిర్మాణానికి ముందు బలమైన పునాది అవసరమైనట్లు, చెట్టు తన వేర్ల ద్వారా బలమైన ఆధారం ఏర్పరచుకోవడమే దాని బలానికి మూలం. అలాగే చెట్లు వర్షపు నీటిని నేలలో నిల్వ చేస్తాయి, భూగర్భ జలాలను పునరుద్ధరించడంలో సహకరిస్తాయి, గాలిలోని కార్బన్‌డయాక్సైడ్‌ను తగ్గించి వాతావరణాన్ని సమతుల్యం చేస్తాయి.చెట్లు సహజ వైద్యులుమన ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా చెట్లు అద్భుత పాత్ర పోషిస్తాయి. తులసి, వేప, అశ్వగంధ, ఆమ్లా వంటి ఔషధ మొక్కలు మనకు సహజ వైద్యం అందిస్తాయి. పెద్ద చెట్లు ఈదురు గాలి వేగాన్ని తగ్గించి , గాలిని శుద్ధి చేసి, కాలుష్యాన్ని తగ్గించి మన ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కారణంగానే చెట్లు మన మొదటి డాక్టర్లు అని చెప్పాలి. మనమందరం మన నాటిన ప్రతి మొక్క భవిష్యత్తులో పచ్చదనానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరు సంవత్సరానికి కనీసం ఒక చెట్టైనా నాటాలి అనే అలవాటు కల్పిస్తే, అది సమాజానికి ఒక పెద్ద ఉద్యమంగా మారుతుంది. ఒక చెట్టు నాటడం చిన్న పని అనిపించవచ్చు, కానీ దాని ప్రభావం తరాల పాటు నిలుస్తుంది. మనం ప్రతి సంవత్సరం ఒక చెట్టైనా నాటితే, మన భూమి మరింత ఆరోగ్యవంతంగా, సుస్థిరంగా ఉంటుంది. మన జీవితానికి చెట్లు అతి ముఖ్యమైన భాగం. వాటిని కాపాడటం, పెంపకం చేయడం కేవలం బాధ్యత మాత్రమే కాదు, భవిష్యత్తు తరాల పట్ల మన కర్తవ్యం కూడా.

# ప్రజలు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): జిల్లాలో మంగళవారం సహా రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.తక్కువ ప్రదేశాలు వంతెనలు వాగులు చెరువులు వంటి నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని మండల గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజల నుండి వచ్చే సమాచారం పై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు.సహాయక చర్యల కోసం తహసీల్దార్లు ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు.వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### మాదక ద్రవ్యల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు




మెదక్ జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసే అలవాట్లకు దూరంగా ఉండండి.ప్రతి విద్యార్థి సైబర్ నేరలపై అవగహన కలిగి ఉండాలి.మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీ ఆర్ ఐ టి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ రోజు యాంటీ-ర్యాగింగ్ మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఐపీఎస్ విద్యార్థులకు అవగాహనా సందేశం ఇచ్చారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ “ర్యాగింగ్ అనేది నేరం.ఇది మన సంస్కృతి కాదు.1997 నుండి అమల్లో ఉన్న ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యాసంస్థల నుండి తొలగిస్తాం. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల విద్యా ఉద్యోగ భవిష్యత్తు అవకాశాలన్నీ కోల్పోతారు.కాబట్టి తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం” అని హెచ్చరించారు.అలాగే మత్తు పదార్థాలు (డ్రగ్స్) పై మాట్లాడుతూ “ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం మత్తు పదార్థాల వాడకం రవాణా విక్రయం అన్నీ తీవ్రమైన నేరాలు. కనీసం 10 సంవత్సరాల జైలు శిక్ష భారీ జరిమానాలు తప్పవని. యువత మత్తు పదార్థాల వలలో పడితే వారి భవిష్యత్తు నాశనం అవుతుంది. కాబట్టి డ్రగ్స్‌కు దూరంగా ఉండండి మీ జీవితాన్ని కాపాడుకోండి” అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.సైబర్ నేరాలపై ఎస్పీ విద్యార్థులను అప్రమత్తం చేస్తూ ఇప్పటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.ఫేక్ యూపీ ఐ లింకులు ఓటీపీ మోసాలు నకిలీ జాబ్ ఆఫర్లు సోషల్ మీడియా మోసాలకు జాగ్రత్తపడాలి.ఎవరి దగ్గరా ఓటీపీ బ్యాంక్ వివరాలు పంచుకోకూడదు. మోసపోతే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ లేదా %ద్వారా ఫిర్యాదు చేయాలి” అని సూచించారు.విద్యార్థులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కుంటే వెంటనే ప్రిన్సిపాల్ యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఫిర్యాదు చేసేందుకు విద్యార్థులు డయల్ 100, మెదక్ పోలీస్ కంట్రోల్ రూమ్: 87126 57888 లేదా 1930 సైబర్ హెల్ప్ లైన్ కు సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని హామీ ఇచ్చారు.చివరగా మాదక ద్రవ్యల నివారణ కొరకు




విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ.ఎస్. మహేందర్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్రబోస్ మరియు తూప్రాన్ డీఎస్పీ.నరేందర్ గౌడ్ మరియు నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడుదాం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసినటువంటి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేవాదాయ శాఖ, బి.సి.వెల్ఫేర్ శాఖ, కాలుష్య నివారణ శాఖ,విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మట్టి గణపతి విగ్రహముల పంపిణీ కార్యక్రమములో భాగంగా మంగళవారం తేదిన దేవస్థానం యందు భక్తులకు ఉచిత మట్టి గణపతి విగ్రహాలను కార్యనిర్వహణాధికారిపంపిణీచేయడమైనది, రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను కాకుండా మట్టి విగ్రహాలను వినియోగించి కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా భూమి మీద ఉన్న జీవరాసులను కాపాడుకోవాలని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబుతెలిపారు.ఈకార్యక్రమంలో అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -సిపిఎం డిమాండ్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి పొద్దుటూరు గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశంలు డిమాండ్ చేశారు.మంగళ వారం సిపిఎం తుర్కపల్లి పొద్దుటూరు గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి అనంతరంపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లే లింకు రోడ్ల సమస్యను పరిష్కారంచూపలేకపోతున్నారని అన్నారు. తుర్కపల్లి గ్రామం నుండి అరూరు వరకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై రోడ్డుపై ప్రయాణం చేస్తే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు వెళ్లే మట్టిరోడుకు గుంతలు పడి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వెంటనే గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. పొద్దుటూరు నుండి లింగరాజు పల్లికి వెళ్లే మట్టి రోడ్డు పూర్తిగా బురద మయమై రైతులు నడవలేని పరిస్థితిఏర్పడ్డాయన్నారు ఇప్పటికే అనేకసార్లు రోడ్డు మంజూరు అయిందని పదేపదే చెబుతున్న రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని అన్నారు,గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకు ముందే హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డ్రైనేజీలపై మరియు ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన పిచ్చి మొక్కలపై దోమలను నివారించేందుకు మందులు పిచికారి చేయాలని వాటర్ ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి క్లీన్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లిముత్యాలు,సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,తుర్కపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పల్సం స్వామి, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం, సహాయ కార్యదర్శి తుమ్మలనర్సిరెడ్డి,నాయకులు సల్ల ఐలయ్య,బత్తుల నరసింహ,భూమి బాలశంకర్,తుమ్మల సంజీవరెడ్డి,శంకర్ రెడ్డి,ముంత స్వామి, పలుసం మచ్చగిరి,పాక జయ రాములు,పల్సం చంద్రమౌళి,బొద్దు శంకర్,కోలగాని మచ్చ గిరి,పల్సం శ్రీకాంత్,పౌల్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు సుప్రభాత రావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 26:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 11వ వార్డులో సీసీ రోడ్డు పనులకు కూడా నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మంజూరైన నిధులతో పట్టణంలో అన్ని వార్డులలో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు.అదేవిధంగా వార్డులలో వాటర్ పైపు లైన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇంటింటికి నల్ల కనెక్షన్ కూడా పట్టణంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.అన్ని వార్డులలో అభివృద్ధి పనులు ప్రారంభం చేసి పూర్తి చేస్తామన్నారు.ఎమ్మెల్యే నాయకత్వాన్ని ప్రజలందరు బలపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంచలేని ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 26:- కంచలేని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని దంతేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దంతేపల్లి గ్రామానికి చెందిన గొల్ల రమేష్ అనే రైతుకు చెందిన పాడి గేదే వ్యవసాయ పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ వద్ద షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.సుమారు లక్ష ఇరవై వేల రూపాయల మేర నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు.తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

# మంజీరా విద్యాలయంలో వినాయక పండుగను జరిపిన ఉపాధ్యాయులు




రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 26:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో మంగళవారం నాడు వినాయక పండుగను పాఠశాల ఉపాధ్యాయులు జరపడం జరిగింది.ఇందులో భాగంగా మట్టితో వినాయకులని ఎలా చేయాలో విద్యార్థులకు నేర్పించడం జరిగింది.వినాయక పండుగను గురించి పాఠశాల విద్యార్థులకు వివరించడం జరిగింది.భాద్రపద మాసంలో వచ్చే వినాయక చవితినీ అందరూ కలిసి ఒక దగ్గర మండపాలు ఏర్పాటు చేసుకొని ఊరువాడ అందరూ కలిసి ఏకంగా జరుపుకునే పండుగ.ఏ పూజ చేసినా వినాయకుని పూజించడం మన సంప్రదాయం.ఈ విధంగానే వినాయకుని జన్మ రహస్యాలు వినాయక చవితి రోజు ఎందుకు చంద్రుని చూడకూడదు.అనే విషయాలను నవరాత్రులు ఎందుకు జరుపుకుంటారు అని వినాయకునికి సమర్పించేటువంటి 21 పత్రాలలో నేరేడు మారేడు,బిల్వం,తులసి జిల్లేడు,రాగి,గరిక ఇలాంటి పత్రాలను,పుష్పాలను,ఫలాలను వినాయకునికి సమర్పించుకోవడం వెనక సైన్స్ రహస్యాలు విద్యార్థులకు వివరించడం జరిగింది.బాలగంగాధర్ తిలక్ కలసి మెలిసి భగవంతుని పూజించాలని అందరూ సమానమని ఐక్యమత్యానికి నిదర్శనంగా ఉండడం కోసం ప్రతి ఊర్లో వినాయకుని మండపాలు ఏర్పాటు చేసి వినాయకుని పూజ ,ప్రతి రోజు భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారు.అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసేవారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి,మౌనిక, మీనా తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన సుధాకర్ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ మండలం పుట్టాయ పల్లి పంచాయతీ గొడుగునూరు గ్రామానికి సంబంధించిన కొండ గారి సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి కడప డిస్ట్రిక్ట్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి సాయికుమార్ దాసా రెడ్డి అనే వ్యక్తి దగ్గర 13 లక్షల 50 వేల రూపాయలను తీసుకొని కొండ గారి సుధాకర్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు మోసం చేశారు ... సాయి కుమార్ అనే వ్యక్తి కి పోలీస్ వారు సహకరించి కొండ గారి సుధాకర్ రెడ్డిమరియు అతని కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించి బాధితునికి న్యాయం జరిగేలా చూడమని కోరుచున్నాము

# గన్నవరం తహాశీల్దారి పై చర్య తీసుకోవాలి నేను చేసిన పిర్యాదుపై జాయింట్ కలెక్టర్ తో విచారణ జరిపించమని కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం మండలంలో కొన్ని గ్రామాలలోని చెరువులలో అక్రమంగా కూటమి పార్టీలు మట్టి తొలకాలుపై నేను చేసిన పత్రిక ప్రకటన పై గన్నవరం తహసీల్దార్ నాకు ఏ విధమైన నోటీస్ ఇవ్వకుండా డైరెక్టుగా పత్రిక ప్రకటనలో నాపై చర్యలు తీసుకుంటునట్లు చేశారు ఇది కేవలం రాజకీయ నాయకులు లాగా ఉందని విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని నేను గతంలో కలెక్టర్ కార్యాలయంలో అర్జీ ఇచ్చాను దానిపై గుడివాడ ఆర్డిఓ నన్ను పిలవకుండా విచారణ జరిపి నట్లు ఒక అబద్ధపు ఎండార్స్ మెంట్ పంపారు.ఈ ఎండార్స్ మెంట్ సరి కాదు జాయింట్ కలెక్టర్ ద్వారా నా సమక్షంలో విచారణ జరిపించమని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి జిల్లా కలెక్టర్ ని నిన్నా వినతి



పత్రం స్వయంగా అందజేసి కోరినట్లు ఆమె తెలిపారు. కలెక్టర్ కి జరిగిన విషయం చెపుతూ నేను ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ వారికి, గ్రామ పంచాయతీలుకు ఆర్ టి ఐ క్రింద అర్జీలు దాఖలు చేసినాను.కారణం స్థానిక యం ఎల్ ఏ యార్లగడ్డ వెంకట్రావు ఒక ప్రెస్ మీట్ లో గత ప్రభుత్వం చేసినట్లుగా అక్రమాలు చేయం అని మేము చెరువులలో తట్టా మట్టి కూడా మా పరి పాలనలో బయటకు పోదని పత్రిక ప్రకటనలు చేశారు.ఆ ప్రకటన చేసిన కొద్దిరోజులకే ఐదు గ్రామాలలో పగలు రాత్రుళ్లు ట్రాక్టర్లు, లారీలతో తొలకాలు జరుగుతున్నాయి వాటిని ప్రజలు పడుట్టుకున్నారు.అవి నేను పోటోలు వీడియోలు వాట్సాప్ గ్రూపులలో చూసాను నాకు ఆ గ్రామ ప్రజలు కబురు చేస్తే మరుచటి ఉదయాన్నే నేను ఆ గ్రామం వెళ్లి పరిశీలించగా ఇటుకబట్టులకు తొలిన మేరకలు చూచాను.ఆ గ్రామాల ప్రజలతో మేరకలు పోటోలు కూడా దిగాను.అవి ఇప్పటికీ అక్కడే ఉన్నాయి వందలు ట్రాక్టర్లు లారీలతో తొలరు.వీడియోలుచూపించారు.నేను చూసినదానిని ప్రెస్ లో నా బాధ్యతగా జరిగింది చెప్పాను దానికి యం ఎల్ ఏ యార్లగడ్డ వెంకట్రావు ఏమి మాట్లాడకుండా ఉన్నారు. కానీ గన్నవరం తహసీదార్ మాత్రం యంఎల్ఏ వెంకట్రావ్ కి ఈ మట్టి తొలకానికి అసలు సంబంధం లేదని నేను తప్పుడు ఆరోపణలు చేస్తున్నాను అని నాకు ఏ విధమైన నోటీస్ ఇవ్వకుండా తహసీల్దార్ నాపై పత్రిక ప్రకటనలో చర్యలు తీసుకుంటానని చేశారు.ఒక రాజకీయ పార్టీ నాయకుడిగా చేసి నట్లు ఉందని మీకు విచారించమని తమరి కార్యాలయంలో అర్జీ ఇచ్చి యున్నాను దానిపై గుడివాడ ఆర్డిఓ విచారణకు కనీసం అర్జీ పెట్టిన నన్ను పిలవకుండా నాకు ఒక ఎండార్స్ మెంట్ మాత్రం పంపారు అందులో చాలా తప్పులు ఉన్నాయి.ఇరిగేషన్ చట్టంలో ఎన్ని అడుగులు లోతు తోవ్వాలీ దానిమీద గానీ రాత్రి సమయంలో లారీలతో తొలిన విషయంలో గాని విచారణ జరిపినట్లు కూడా లేదు పైగా ముస్తాబాద గ్రామంలో వందలాది ట్రాక్టర్లతో పెద్ద చెరువులో మట్టి తోలుతూ ఉంటే ఒక ట్రాక్టర్ సూరంపల్లి గ్రామానికి చెందిన గజ్జల వెంకటేశ్వరరావు నీ తొక్కించటంతో అతను చనిపోయాడు ఈ విషయం అన్ని పత్రికలు వ్రాసాయి దీనిలో ప్రభుతం వైఫల్యంకుడా ఉంది దీనికి కనీస%శీ% తహసీదార్ ఆ మృతుడి వద్దకు గాని కుటుంబం వద్ద గానీ వెళ్లలేదు ఈ విషయాన్ని కూడా మీకు వ్రాసిన అర్జీలో పేర్కొన్నాను దానిపై విచారణ చేసిన ఆర్ డి ఓ తహసీల్దార్ కి. ఆ కుటుంబం నుంచి గాని లేదా ఆ గ్రామ ప్రజలు కూడా ఎవరు చెప్పలేదని నాకు పంపిన యాండర్స్ మెంటులో వ్రాసారు ఇది పూర్తి అబద్ధం నేను ముస్తాబాద గ్రామానికి చెందిన దానను నేను ఆ గ్రామ ఓటరు గానే జెడ్పీటీసీ మెంబర్ అయినాను.మరి ఆగ్రామస్థులు తెలియ జేయ లేదనటం విచారణను ఏమనాలి. సూరంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గజ్జల వెంకటేశ్వరరావు కుటుంబ వద్దకు నేటికి తెలిసి కూడా వేళ్ళ లేదు తహసీల్ దారు అధికార పార్టీకి భయపడి వారు చెప్పినట్లుగా నాపై చట్ట విరుద్ధమైన ప్రకటన చేసినందుకు ఆర్డిఓ ఇచ్చిన విచారణ సరికాదని నేను పెట్టిన అర్జీ పై ఉన్నత అధికారి జాయింట్ కలెక్టర్ తో నన్ను కూడా పిలిచి విచారణ జరిపించగలరని కలెక్టర్ కి తెలిపినట్లు ఆమె తెలిపారు.

## ఏకత్వా పాఠశాలలో వినాయక చవితి సంబరాలు



వీరులపాడు, ఆగస్ట్ 26 ( శుభోదయం న్యూస్) : పొన్నవరం గ్రామం లోని ఏకత్వా పాఠశాలలో చిన్నారులు మంగళవారం మధ్యాహ్నం ఎంతో ఘనంగా వినాయక చవితిని కనులవిందుగా జరుపుకున్నారు. పాఠశాల ఫౌండర్స్, డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర దంపతులు చిన్నారులతో కలసి ఘననాధుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం డైరెక్టర్ అమరనేని మనోజ్ మాట్లాడుతూ ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా లేదా పూజలు, నోములు, వ్రతాలు చేసినా ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజను గణనాధునికే చేస్తారు. పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు జయమవుతాయని ప్రగాఢ నమ్మకం. భాద్రపద శుక్లపక్ష చవితి రోజునే వినాయకుడి జననం జరిగిందని, గణాధిపత్యం వచ్చిందనే పలు కథలు ప్రచారంలో ఉన్నాయని, అయితే విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, కోఆర్డినేటర్ నాగ భవాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక




విజయవాడ నియోజవర్గం (శుభోదయం న్యూస్) : గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక విజయవాడ జాతీయ ఆర్ ఏం పీ పి ఎం పి సంఘాల సమైక్య /జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక లో పాల్గొన్నారు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం కొరకు అన్ని జిల్లాలలో ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేస్తూ వినతి పత్రాలు అందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల సహాయ సహకారాలతో ముందుకు వెళ్లడం జరుగుతుంది జాతీయ ఆర్.ఎం.పి.ఎం.పి సంఘాల సమైక్య రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామీణ వైద్యుల మద్దతు కొరకు కూటమి ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కరిస్తామని చెబుతూ స్థానిక ఎన్నికల జరిగే వరకు గ్రామీణ వైద్యులను మభ్య పెట్టవద్దని గ్రామీణ విద్య సమస్యల శాశ్వత పరిష్కారం చూపాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నేటి కీ నెరవేర్చలేదని మరల స్థానిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో గ్రామీణ వైద్యుల మద్దతు కొరకు ప్రయత్నాలు చేయుచున్నారని కొందరు నాయకులు తమ వ్యక్తిగత స్వార్థం కొరకు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ కాలేయ పనిచేస్తున్నారని గతంలో అనేక సందర్భాల్లో ఇలాంటి హామీలు ఎన్నో రాజకీయ పార్టీ నాయకులు ఇవ్వడం జరిగిందని ఎన్నికల తన అనంతరం కనీస అపాయింట్మెంట్ కూడా ఇవ్వని నాయకులు మాట ఏ విధంగా నమ్మాలి అని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి నేటికీ కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం గ్రామీణ వైద్యుల మీద ఉన్న భావన ఎన్నో కార్యక్రమాలు చేయుచున్నప్పటికీ ముఖ్యమంత్రి స్థాయిలో గ్రామీణ వైద్యుల సంస్థల పరీక్షకరిస్తున్నాము అని క్యాబినెట్లో గాని అసెంబ్లీలో గాని ప్రస్తావించకపోవడం గమనార్హం గ్రామీణ వైద్యులు ఐకమత్యంగా లేకపోవడం ఎవరికి వారే యమునా తీరేలా ఉండడం ప్రభుత్వానికి చులకనగా భావం ఏర్పడుతుంది గతంలో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తూ అధ్యయన తరగతులలో నిర్వహించి శిక్షణ తరగతులు నిర్వహించి ఒక పైలెట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసిన ప్రభుత్వం నేటికీ ఆ పైలెట్ ప్రాజెక్టు ను తిరిగి ప్రారంభించకపోవడం అగిన శిక్షణ తరగతులు ప్రారంభించలేదు ప్రభుత్వాలు మారుతున్న శాశ్వత పరిష్కారం




చెయ్యకపోవడం ప్రభుత్వాలు పనితీరుకు నిదర్శనం గ్రామీణ వైద్యులు ను గుర్తించాలి వారికి శాశ్వత పరిష్కారం వారి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని అనేక సందర్భాల్లో వినతి పత్రం అందజేసి నప్పటికీ వినతి పత్రాలు కనీసం పరిశీలిస్తున్నారా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం దురదృష్టం కరమ్ అని తెలిపారు ఈ కార్య క్రమం లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు జనరల్ సెక్రటరీ పసుపులేటి శ్రీనివాస్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు ఆర్ ఏం పీ అధ్యాషులు కే గణపతి కి ఘన సన్మానం చేశారు జనరల్ సెక్రటరీ కే హేమ సుందర్ పాల్గొన్నారు

## రామాయంపేటలో
## గణేష్ విగ్రహాలు పూజ సామాగ్రి విక్రయాలు జోరు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 26:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం నాడు గణేష్ విగ్రహాల విక్రయాలు జోరుగా ఉప్పందకున్నాయి.ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా చెరువులు నిండుకుండలా ఉండడంతో గ్రామాల్లోని యువకులు పెద్ద విగ్రహాలకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.మార్కెట్లో గణేష్ విగ్రహాల ధరలు ఎక్కువగా ఉన్న తగ్గేది లేదంటూ విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.చిన్న మట్టి విగ్రహాలను ఇండ్లలో పూజించేందుకు తీసుకెళ్తున్నారు.గ్రామాలలో యువకులు రంగురంగుల హరివిల్లులతో డిజైన్లతో షెడ్లను అలంకరించుకుంటున్నారు.అలాగే పండుగ సందర్భంగా గణపతికి కావలసిన పూజ ద్రవ్యాలు,వెంకయ్య పువ్వులు, చింతకాయ, పత్రి, తుమ్మి కూర,మొక్కజొన్న కంకులు,అర్క పుష్పాలు,గరిక,లాంటి పూజా సామాగ్రి విపరీతంగా డిమాండ్ తో విక్రయిస్తున్నారు.ఇకపోతే గణేష్ విగ్రహాలను యువకులు పెద్దలు పిల్లలు పండగ సందర్భంగా ట్రాక్టర్లలో ఆటోలలో భారీగా విగ్రహాలను సంతోషంగా గ్రామాల్లోకి తీసుకెళ్తున్నారు.మొత్తం మీద గణేష్ పండగ నవరాత్రి ఉత్సవాల వాతావరణం పట్టణంలో నెలకొందని చెప్పవచ్చును.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆదర్శ ,ఇన్స్పైర్ బ్రిడ్జి ,కృష్ణవేణి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి..
### విద్యార్థి సంఘాల డిమాండ్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 26: జిల్లా విద్యాశాఖ అధికారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గాంధారి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తాలేరని జిల్లా విద్యాశాఖ అధికారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధారి మండల ఉన్నటువంటి ఆదర్శ , ఇన్స్పైర్ బ్రిడ్జి, కృష్ణవేణి పాఠశాలలో ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కి విద్యాను వ్యాపారం చేస్తున్నారన్నారు. ఆదర్శ పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు సరిపడా మూత్రశయాలు లేకపోవడంవల్ల బయట పంట పొలాల్లో జరుగుతుందన్నారు. పిల్లలకు లేకపోవడం వల్ల విద్యార్థులు మానసికంగా ఒత్తిడి గురవుతున్నారు అన్నారు. ఇలాంటి అనుమతి లేకుండానే వసతి గృహాలను నడుపుతున్నారని అన్నారు. కృష్ణవేణి పాఠశాల షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండానే కొత్త భవనంలోకి మార్చడం జరిగింది. విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవు అన్నారు.ఎలాంటి అనుమతి లేకుండా వసతిగృహం నడపడం తో ఐఐటి తరగతుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇన్స్పైర్ బ్రిడ్జి పాఠశాలలో ఎలాంటి అనుమతి లేకుండానే పుస్తకాలను అమ్ముతూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. మూడంతస్తుల భవనానికి అగ్ని మాపక అనుమతి లేకుండానే రేకుల షెడ్లలో వసతి గృహని నడుపుతున్నారు. కావున ఇలాంటి పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సురేష్, బీడీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మ సురేష్, ఎస్ఎఫ్ఐ అరుణ్, సాయికుమార్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ జలాశయంలో వినాయక నిమగ్న ఏర్పాట్లను
### పరిశీలిస్తున్న తహసీల్దార్



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్) : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి లో వినాయక చవితి సందర్భంగా "వినాయక నిమ్మాజ్జన"కార్యక్రమానికి చక్రదేవరపల్లి గ్రామం లో గల శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ జలాశయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మండల తహసీల్దార్ కే స్లీవ జోజీ, గ్రామ పంచాయతీ సర్పంచ్ సాయిల సత్యనారాయణ. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన కార్యక్రమానికి చక్రదేవరపల్లి గ్రామం లో గల జలాశయం వద్ద అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలియచేశారు. గజఈత గాళ్ళు నీ, లైటింగ్, సేఫ్టీ థ్రెడ్, మరియు ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని అన్నారు అందరూ జాగ్రత్తగా ఉండాలని లోతైన గుంతలు ఉంటాయి అని, సిబ్బంది సూచనలు పాటించాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ కే స్లీవ జోజీ గ్రామ పంచాయతీ సర్పంచ్ సాయిల సత్యనారాయణ మత్స్యకార శాఖ ఎఫ్ డి ఓ కే జ్యోత్స్న,సచివాలయ కార్యదర్శి ఎస్.కె షబ్బీర్, వీఆర్వో రవి, ఏ ఎస్ ఐ భాస్కర్, ఎంపీ పి వెంకటరమణ,గ్రామ ఫిషరీస్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి,మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
### కలవగుంట భరత్ రెడ్డి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): ప్రజలందరూ వినాయక చవితి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి నియోజక వర్గ ప్రజలందరికీ కలవగుంట భరత్ రెడ్డి ప్రత్యేకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇక వినాయక చవితి పురస్కరించుకుని ప్రజలు పర్యావరణ హితమైన.. ప్రకృతికి దగ్గరైన మట్టితో చేసిన వినాయక స్వామి వారి ప్రతిమలను పూజిస్తే అందరికీ మంచిదన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికర రంగులతో కూడిన విగ్రహాలను పూజకు వినియోగించవద్దన్నారు. వీటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా జల చరాలతో పాటు... పర్యావరణానికి హాని కలుగుతుందని కలవగుంట భరత్ రెడ్డి హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి ప్రతిమలు మంచివన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు : యార్లగడ్డ




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలోని కూటమి నాయకులకు, కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వినాయకచవితిని ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ప్రతిమను పూజించి భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నాలు తొలగించే విఘ్ననాయకుని చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో, భోగ భాగ్యాలతో విలసిల్లాలని కోరుకున్నారు. ఈ పండుగ రాష్ట్ర ప్రజలందరికి మేలు చేయాలని కాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి, అమరావతి నిర్మాణానికి విఘ్నాలు తొలగించాలని గణనాథుని వేడుకున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనే గన్నవరం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలన్న తన ప్రయత్నానికి లంబోధరుడు సహకరించాలని కాంక్షిస్తూ ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డక్కిలి మండలం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన చింతల శ్రీనివాసులు రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గ ఇంచార్జ్ - వీసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): ప్రజలందరూ వినాయక చవితి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని డక్కిలి మండలం వైయస్సార్సీపి మండల అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డక్కిలి మండలం నియోజక వర్గ ప్రజలందరికీ చింతల శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇక వినాయక చవితి పురస్కరించుకుని ప్రజలు పర్యావరణ హితమైన.. ప్రకృతికి దగ్గరైన మట్టితో చేసిన వినాయక స్వామి వారి ప్రతిమలను పూజిస్తే అందరికీ మంచిదన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికర రంగులతో కూడిన విగ్రహాలను పూజకు వినియోగించవద్దన్నారు. వీటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా జల చరాలతో పాటు... పర్యావరణానికి హాని కలుగుతుందని శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి ప్రతిమలు మంచివన్నారు.

## పంచాయతీ ఎన్నికలు
## సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 26 : తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే పంచాయతీల్లో ఓటరు జాబితా సవరణకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈనెల 29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈనెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి.. సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితాను విడుదల ప్రకటిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

## చిల్ రోడ్ సెంటర్ రామాలయ గుడిలో గుడి ప్రాంగణంలో వినాయకుడి విగ్రహాలు భారీగా పంపిణీ



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: బాపట్ల పట్టణం సీల్ రోడ్ సెంటర్లో వినాయక చవితి పండుగ సందర్భంగా రామాలయం గుడిలో గుడి ప్రాంగణంలో మట్టి వినాయకుడు విగ్రహాలు భారీగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ, చీల్ రోడ్డు రాములవారు ఎంతో సత్యం గల స్వామి ఆ స్వామి దీవెనలు అందరికీ ఉండాలని, రామాలయ కమిటీ వారు విగ్రహాల పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమన్నారు, అటువంటి కార్యక్రమంలో మేము పాల్గొనడం హర్షించదగ్గ విషయం అన్నారు, ఏది ఏమైనా భగవంతుడు దీవెనలు ఉంటే కార్యక్రమాలు అలానే జరుగుతాయని రాములవారిని నమ్మినవారికి మంచే జరుగుతుందని, అదేవిధంగా కొత్త బస్టాండ్ సెంటర్ రాముల వారి దీవెనలు చిల్ రోడ్ సెంటర్ ప్రజలకి బాపట్ల జిల్లా ఈ రాష్ట్ర దేశ ప్రజలందరూ స్వామివారి దీవె నలు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రామాలయ గుడి పూజారి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు
## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జిల్లా ప్రజలు చవితి వేడుకలు ఘనంగా జరుపుకోవాలి,పోలీస్ శాఖ సూచనలు ఆదేశాలు తప్పని సరిగా పాటించాలి,అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నాం,జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపిఎస్.జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ బాపట్ల జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 27వ తేది బుధవారం జరగబోయే వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య, మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని, ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలోని కూటమి నాయకులకు, కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వినాయకచవితిని ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ప్రతిమను పూజించి భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నాలు తొలగించే విఘ్ననాయకుని చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో, భోగ భాగ్యాలతో విలసిల్లాలని కోరుకున్నారు. ఈ పండుగ రాష్ట్ర ప్రజలందరికి మేలు చేయాలని కాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి, అమరావతి నిర్మాణానికి విఘ్నాలు తొలగించాలని గణనాథుని వేడుకున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనే గన్నవరం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలన్న తన ప్రయత్నానికి లంబోధరుడు సహకరించాలని కాంక్షిస్తూ ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వినాయక చవితి సందర్భంగా ఉచిత మట్టి వినాయక విగ్రహా వితరణ కార్యక్రమానికి నడుం బిగించిన బద్వేల్ బలిజ సేవా సంఘం



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో ఈరోజు మన నాలుగు రోడ్ల కూడలి వద్ద బలిజ కుటుంబీకులు అందరూ కలిసి సింగంశెట్టి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన బద్వేలు ప్రజలందరికీ ఉచితంగా 500 మట్టి వినాయక విగ్రహాలను వితరణ చేయడం జరిగినది. వీరు చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి మరియు టౌన్ ఎస్ఐ లు సత్యనారాయణ జయరాం రెడ్డి బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి బద్వేల్ ప్రజలందరికీ ఉచిత మట్టి వినాయక విగ్రహాలను అందించడం జరిగినది ఈ కార్యక్రమానికి బద్వేల్ బలిజ సేవా సంఘంలోని అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య తో పాటు ఉపాధ్యక్షుడు కొరపాటి సురేంద్ర గణమంతు రాజేష్, చిన్ని సుబ్బారావు, దద్దం నాగార్జున, లకిడి విజయభాస్కర్, సింగంశెట్టి రమణ, పందుగాయాల శ్రీనివాసులు ఇంకా మరి కొంతమంది ఈ కార్యక్రమం పాల్గొని దిగ్విజయంగా జరిగేలాగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. ఈ మట్టి విగ్రహాలు వాడకం పెరిగితే మన వాతావరణంలో కాలుష్య నివారణ అనేది తగ్గి మనుషులకు మంచి చేస్తుందని ఒక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం వచ్చిన పెద్దలు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న బద్వేల్ బజర సంఘాన్ని కొనియాడుతూ మునుముందు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయాలని అందరి ప్రశంసలు బలిజ సేవా సంఘం ఈరోజు ఘనంగా పొందిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇలాగే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోవాలని అందర్నీ కోరుకుంటున్నాము.

## యువతకు ఆదర్శం ఇమ్రాన్-రియాజ్ సోదరులను అభినందించిన జమాఆతె ఇస్లామీ నంద్యాల అమీర్ సమద్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): యువతకు నంద్యాల రియాజ్,ఇమ్రాన్ సోదరులు ఆదర్శంగా నిలిచి కుటుంబ పోషణలో తమవంతు కృషి చేస్తున్నారు. ఉద్యోగాలంటు కాలం గడపక, చిన్న పనులంటు సిగ్గు పడక ఆత్మవిశ్వాసంతో తమ కాళ్ళపై తాము నిలబడటానికి సిద్ధం అయ్యారు, టెక్కే గిరినాథ్ సెంటర్కు చెందిన ఇమ్రాన్ సోదరులు బెల్లం పానకం పప్పు తయారు చేసి బండి పై అమ్ముతున్నారు. తమ తండ్రి సోను పాపిడి అమ్మేవాడు,గత అయిదు సంవత్సరాల క్రితం మరణిస్తే ఇంటి పోషణ భారం తమపై వేసుకొని ముందుకు సాగుతున్నారు. తండ్రి అనుభవం పుణికి తెచ్చుకొని రోజు ఇంటి వద్ద 'బెల్లం పానకం పప్పు' తయారు చేసి స్థానిక పద్మావతి నగర్ లో నంది మిల్క్ సెంటర్ వద్ద బండి పై అద్దం బాక్స్ లో ఉంచి ఇమ్రాన్ విక్రయిస్తాడు, అన్న రియాజ్ ఇంటి వద్ద స్వేచ్ఛమైన బెల్లం పాకంలో వేరుశనగ పప్పు వేసి కమ్మని పానకం పప్పు తయారు చేస్తారు. వారి కృషిని నిరాడంబర వ్యాపార సరళిని సందర్శించిన నంద్యాల జమాఆతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ అభినందించారు. బెల్లం పానకం పప్పు టేస్టు వల్ల రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పది కేజీలు అమ్ముతామని, చాలా మంది ఆరోగ్యం, బలం కోసం రోజు వచ్చి తీసుకొని తింటారని, కొంత మంది పిల్లల కోసం తీసుకెళుతారని ఇమ్రాన్ తెలిపాడు. తమ దగ్గర కేవలం కేజి రు. 240 ఉంటుందన్నారు. చాలా మంది ఆర్డర్లు కూడా ఇస్తున్నారని సోదరులు తెలిపారు. కొనుగోలుదారులను ఇమ్రాన్ సోదరులు చాలా మంచిగా పలకరిస్తు అందరి మన్ననలు పొందటం అభినందనీయమని సమద్ ఆ యువకుల కృషిని ప్రశంశిస్తు నేటి యువతకు ఇమ్రాన్ సోదరులు ఆదర్శం అన్నారు.

## ఆర్యవైశ్య కళ్యాణం మండపంలోని
## కమిటీ సభ్యులకు సూచనలు ఇస్తున్న "ఎస్ఐ "నరసింహుడు"



(శుభోదయం న్యూస్ న్యూస్ ) అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" : తలుపుల మండల కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మంగళవారం మండల వ్యాప్తంగా గ్రామస్తుల వినాయక చవితి కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులుదని స్థానిక ఎస్సై నరసింహుడు సూచించారు. మండపాల వద్ద గొడవలు చోటు చేసుకున్న పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదేనని హెచ్చరించారు.ప్రశాంత వాతావరణంలో ప్రతి గ్రామంలో వినాయక చవితి నిమజ్జనం జరుపుకోవాలన్నారు.

## తనకల్లు విద్యుత్ షాక్ తో ఉద్యోగి మృతి



శుభోదయం న్యూస్: తనకల్లు మండలం ఉస్తినపల్లి గ్రామంలో మంగళవారం పట్టణానికి చెందిన చందు (26) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు స్థానికులు వివరాల మేరకు మండలంలోని అరుణమ్మ తోట వద్ద స్తంభంపై పనులు చేస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు మృతుడు లైన్మెన్ షఫీ వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అర్ధరాత్రి తవ్వకాల్లో బయట పడ్డ గజ్జుతో నిర్మించి నాసప్టా



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలంలోని నలమల అటవీ ప్రాంతంలో ఇటీవల కొందరు నిధుల దొంగలు జెసిబి తో జరిపిన తవ్వకాల్లో 20 అడుగుల లోతులో గచ్చుతో కట్టిన కాంక్రీట్ సంపూ బయట పడ్డ విషయం విధితమే అయితే ఆ కాంక్రీట్ సంపూ కింద ఓ చిన్న గది లాంటి బండాగారం అందులో పెద్ద పెద్ద భోషాణాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే జెసీబి తవ్వకాలలో ఇరవై అడుగుల లోతులో పూర్వకాలం గచ్చుతో నిర్మించిన కాంక్రీట్ సప్ట తగిలినట్లుగా తెలుస్తుంది. అక్కడి ఆ భూమి లోపల గచ్చుతో నిర్మించిన కాంక్రీట్ సప్ట తగలడంతో అక్కడ ఆసప్టాకింద రాజుల కాలంలో దాచిన నిధి తప్పక ఉంటుందని చర్చ జరుగుతుంది ,ఇరవై అడుల లోతులో ఉన్న కాంక్రీట్ బోషాల గదిని మందు పాతరలతో పేల్చాలని ప్రణాళిక రచించి సన్నహాలకు సిద్ధమౌతు పనిలో దిగినట్లు తెలుస్తుంది, అయితే ఇంకో గంట గడిస్తే అక్కడ ఆప్రాంతంలో నిధుల బంగారం .? లేక మావోలు దాచిన డంప్పా అనే విషయం తెలిసి పోయేదని, ఈలోపే పక్క సమాచారంతో అటవీశాఖ అధికారులు దాడులకు పాల్పడడంతో ఆదాడుల్లో త్రవ్వకాల దొంగల బండారం బయట పడింది , జెసిబి, జెసిబి నడిపే డ్రైవర్ , హెల్పర్ జీపు మాత్రమే దొరికాయ్, మిగతవారు పరరైనట్లు తెలుస్తుంది. ఆ తవ్వకాల ప్రాంతంలో దొరికిన వారిద్దరిని ఫారెస్టు అధికారులు విచారిస్తున్నట్లు చెబుతున్నారు, తవ్వకాలు జరిగిన ప్రాంతం అధికారు పర్యవేక్షణలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఘనంగా ప్రారంభమైన క్రీడా దినోత్సవ వేడుకలు







ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రారంభోత్సవ సభా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గేమ్స్ ఆడటం వలన ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపొచ్చని ,ఆటలు అటు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయన్నారు.ఉత్తరోత్రా జీవితంలో స్థిర పాడటానికి నాయకత్వ లక్షణాలుపొంపొందుతాయన్నారు .వివిధ ఆటలను మరియు స్పోర్ట్స్ వలన కలిగే లాభాలను ఆరోగ్యపరమైన విషయాలను విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగింది.సభానంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా వి యామిని ,ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ ఎం రామకృష్ణ ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బి వెంకటస్వామి, ఫిజికల్ డైరెక్టర్ జి మహేష్ ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు అవగాహన కార్యక్రమం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): బొమ్మల సత్రం పరిధిలోని క్రాంతినగర్‌లోని ఏపీ మోడల్ స్కూల్‌లో, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం విద్యార్థులు, ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ కోఆర్డినేటర్ సాదియా ఫాతిమా,విభాగాధిపతి రామాదేవి ఆధ్వర్యంలో ఒకరోజు కృత్రిమ మేధస్సు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు రంగంలో కొత్త ఆవిష్కరణలను అర్థం చేసుకుని,సృజనాత్మకతను అభివృద్ధి చేసుకునే విలువైన అనుభవాన్ని పొందారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చాట్ జీపిటి, జెమిని , ఇన్‌వీడియో లియోనార్డో వంటి ఆధునిక కృత్రిమ మేధస్సు సాధనాలపై అవగాహన పొందారు. అంతేకాకుండా, వారు తమ పాఠ్యపుస్తకాలలోని గణిత సమస్యలను పరిష్కరించడం, భౌతిక శాస్త్రం మరియు జీవశాస్త్రం విషయాలపై చిత్రాలను సృష్టించడం, అలాగే తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో వ్యాసాలను రూపొందించడం వంటి అనుభవాన్ని పొందారు. అదనంగా, జెమిని ఇన్‌వీడియో సహాయంతో వీడియోలను తయారు చేసే అవకాశాన్ని కూడా విద్యార్థులు ఆస్వాదించారు.

## డోన్ పట్టణ పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

నంద్యాల ప్రతినిధి- సుధాకర్( శుభోదయం న్యూస్ ): ఈ నెల 27వ తారీఖున వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేసేవారు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్ సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకోనవాలి అలా నమోదు చేసుకున్న వాటిని అన్ని సక్రమంగా ఉన్న వాటిని ఆన్లైన్ నందు పోలీస్ వారు పర్మిషన్ ఇస్తారు.పర్మిషన్ ఇచ్చిన తరువాత విగ్రహ కమిటీ వారు ఆన్లైన్ నందు తీసి గణేష్ మండపాల దగ్గర కనపడేటట్లు లామినేషన్ చేసి ఉంచాలని వాటిని పోలీస్ వారు సందర్శించి ఆన్లైన్ నందు స్కాన్ చేసి ఫొటోస్ ఆన్లైన్ నందు చేస్తారు అని తెలిపారు.డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో 3వ రోజు నిమ్మజ్జనం చేయాలని మరియు డోన్ టౌన్ లో 5 వ రోజు నిమజ్జనం చేయాలని సూచించారు.ఎటువంటి డీజే లకు అనుమతి లేదని ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.వినాయక మండపాలు దగ్గర ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా చూసుకోవాలి.వినాయక మండపాలు రోడ్డు కు అడ్డంగా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఏర్పాటు చెయ్యరాదు.ప్రతి విగ్రహం దగ్గర రోజు 24ఐ7 ఎవరో ఒకరు బాధ్యత కలిగిన వ్యక్తి ఉండేలా కమిటీ సభ్యులు చూసుకోవాలి. పోలీస్ వారు, వినాయక కమిటీ వారు నిర్ణయించిన రూట్ నందు మాత్రమే ఊరేగింపు గా తీసుకొని వెళ్ళాలి. నిమ్మజ్జనం జరుగు ప్రదేశలలో చిన్నపిల్లలు, మహిళలు మరియు వృద్దులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా విగ్రహ కమిటీ వారు జాగ్రత్తగా చూసుకోవాలి.వినాయక నిమజ్జనం రోజున ఆర్గనిజర్స్, యూత్, లీడర్స్ అందరూ పోలీస్ వారికి సహకరించి నిమజ్జనం లో ఎలాంటి గొడవలు లేకుండా ఈ సంవత్సరం ప్రశాంతంగా జరిగేలాగా అందరూ సహకరించాలని మండపం దగ్గర కానీ, ఊరేగింపు సమయంలో ఎవరైనా గొడవలు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడటం మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం

### అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 26: అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణ శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయం దగ్గర ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ప్రారంభించారుగత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు భక్తులు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని తద్వారా పర్యావరణ పరిరక్షించుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందని మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పూజించడం మన సంప్రదాయం దానిని మనం తూచా తప్పకుండా ఆచరించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని తెలిపారు ముందుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ ఫౌండేషన్ సభ్యులు గొర్ల ఆంజనేయులు చేజర్ల సతీష్ ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి బిజెపి నాయకులు బాబు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమం



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు గౌ యరపతినేని శ్రీనివాసరావు గారితో కలిసి పిడుగురాళ్ల పట్టణంలోని



తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సిఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ యువనాయకులు గుంటూరు మాజీ మేయర్ శ్రీ కన్నా నాగరాజు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## కరాటం ఉమాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చిర్రి



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి: పోలవరం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు కరాటం ఉమామహేశ్వరరావు (ఉమా) కి జన్మదిన సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూల బొకే అందజేసి, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ %-% "ఉమామహేశ్వరరావు మా పార్టీకి వెన్నెముకలాంటివారని పార్టీ స్థాపన దశల నుంచే అహర్నిశలు కృషి చేస్తూ, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటున్నారని ఆయన అనుభవం, త్యాగం, అంకితభావం ప్రతి ఒక్క కార్యకర్తకు ఆదర్శం అన్నారు. ఉమా వంటి సీనియర్ నాయకులు ఉండటమే మా బలం. ఆయన ఆశీర్వాదం, మార్గదర్శనం భవిష్యత్తులో కూడా మాకు దక్కాలని కోరుకుంటున్నానని " అన్నారు. జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలపరిచే క్రమంలో ఉమామహేశ్వరరావు కృషిని గుర్తు చేస్తూ, ఎన్నో కష్టసుఖాలు ఎదురైనా పార్టీ పట్ల ఆయన చూపిన అచంచలమైన విశ్వాసం అందరికీ ప్రేరణ అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభిప్రాయపడ్డారు.

## పోలవరం సబ్ డివిజన్ పోలీస్ క్రైమ్ రివ్యూ మీటింగ్

### పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండల కేంద్రంలో పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలవరం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సంబంధించి నెలవారీ నేర సమీక్షా సమావేశం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగింది. ఈ సమావేశానికి జీలుగుమిల్లి, కుక్కునూరు, పోలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు కేసుల పరిష్కారానికి సంబంధించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అపరిష్కృతంగా ఉన్న కేసుల సంఖ్యను తగ్గించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే, రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.గణేష్ ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిఘా పెంచడం, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచడం, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా, డీఎస్పీ వెంకటేశ్వరరావు పోలీస్ స్టేషన్ల వారీగా నమోదైన కేసుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఉన్న నేరాలను తగ్గించడానికి కృషి చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## పోలవరం నియోజకవర్గంలో శాంతిభద్రతలపై సమీక్ష

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): పోలవరం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితిపై స్థానిక (ఎమ్మెల్యే) చిర్రి బాలరాజు పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సిఐ బి. వెంకటేశ్వరరావు, పోలవరం సిఐ బాల సురేష్ బాబు, కుకునూరు సిఐ రమేష్ బాబుతో పాటు ఇతర ఎస్సైలు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజలు సురక్షితంగా, భద్రంగా ఉండేలా శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసులకు సూచించారు. చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా గ్రామ స్థాయిలో ప్రజలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అన్నారు. యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వాడకంపై ప్రత్యేక దృష్టి సారించి, అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, అక్రమ కార్యకలాపాలు, రవాణా, జూదం, మద్యం అక్రమ రవాణా వంటి చట్ట విరుద్ధ చర్యలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు చేసే ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచాలని కోరారు. రాబోయే పండుగలు, ఇతర ప్రజా కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీను



జీలుగుమిల్లి, ( శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి జగదాంబ సెంటర్లో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా రసాయనాలు లేని, సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పసుపులేటి రాము ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకుండా, పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను వాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విగ్రహాలను నిమజ్జనం చేసినప్పుడు అవి మట్టిలో సులభంగా కలిసిపోతాయని, తద్వారా జల కాలుష్యం జరగదని చెప్పారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మట్టి విగ్రహాలు వాడటం వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుందని, ఈ సందేశాన్ని అందరూ స్వీకరించాలని రాము కోరారు. ఈ కార్యక్రమంలో కోల మధు, గారపాటి శ్రీను, కోల ధర్మరాజు, శేఖర్, పండు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనామకురాలి మృతి, ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. ఈ మహిళ వివరాలు తెలియరాలేదు. పోలీసులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఎవరైనా ఆమెను గుర్తించినట్లయితే, దయచేసి జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించగలరని ఎస్ఐ క్రాంతి కుమార్ కోరారు. ఆమె గురించి ఏ చిన్న సమాచారం తెలిసినా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం తలపెట్టే మంచి పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు వినాయకుడు ఆశీస్సులు అందించాలి. నవరాత్రులు వినాయక మండపాలన్నీ కళకళలాడాలి...యావత్ ప్రజానికం.. కూటమి శ్రేణులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ గణపతి నవరాత్ర మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కోటపాటి జనార్దనరావు శుభాకాంక్షలు తెలియచేస్తూ సందేశాన్ని విడుదల చేశారు. ఆయురారోగ్యాలతో అందరూ క్షేమంగా ఉండాలని గణనాథుడిని వేడుకుంటున్నానన్నారు. కూటమి ప్రభుత్వం, ప్రజానికం మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు ప్రథమ పూజ్యుడు వినాయకుడు ఆశీస్సులు అందించాలని ఆయన ఆకాంక్షించారు. తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికీ శుభం కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నవరాత్రులన్నీ రోజులు వినాయక మండపాలు కళకళలాడాలన్నారు. విఘ్నాలను అధిగమించి, రాష్ట్రం పురోగమనం సాధిస్తుందని ఆకాంక్షించారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మధర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీన్ వీరన్న గౌడ్ మాట్లాడుతూ పేదల సేవలో తరించిన మానవతా మూర్తి జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. సేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహినీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## పామూరు పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## పువ్వాడి వెంకటేశ్వర్లుబోయళ్ల నారాయణరెడ్డి వరికుటి చిరంజీవి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ ప్రజలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి మరియు వరికూటి చిరంజీవి నవరాత్రులు వినాయక మండపాలని కలకలాడాలని భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదిన నిర్వహించుకోవాలని గణపతి నవరాత్రి మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకయ్యమ్మ పుట్టినరోజు సందర్భంగా దర్శి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు ఎంపీపీ గంగసాని లక్ష్మి బూచేపల్లి వెంకాయమ్మ గారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## బూచేపల్లి వెంకాయమ్మకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గారి పుట్టినరోజు సందర్భంగా దర్శి పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారిని,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గారిని దుశ్శాలవలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమం లో పీసీపల్లి మండల పార్టీ నాయకులు పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,భూమిరెడ్డి కొండారెడ్డి, మూలే రాజశేఖర్ రెడ్డి,పాతకోట్టు పిచ్చి రెడ్డి, సైకం ఏడుకొండలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు వినాయక చవితి శుభాకాంక్షలు గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు వినాయకుడి ఆశీస్సులు అందాలని నవరాత్రులు వినాయక మండపాలని కలకలాడాలని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజానీకానికి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు పామూరు మండలంలో ప్రజలందరూ ఆయురారోగ్యాల తో అందరూ క్షేమంగా ఉండాలని గణనాథుని వేడుకుంటున్నారని నవరాత్రులన్నీ రోజులు వినాయక మండపాలు కళకళలాడాలన్నారు.

## పామూరు పట్టణ ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన యాదాల సాయికిరణ్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ ప్రజలకు మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ వినాయక చవితి సందర్భంగా పామూరు పట్టణంలో ప్రజలందరూ గణనాథుని ఆశీస్సులు ఉండాలని హేమా ధైర్య ఆరోగ్యాలు సకల సంపదలు సిద్ధించాలని సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు విఘ్నేశ్వరుని అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి విజయాల కలగాలని ఆయన అన్నారు నవరాత్రులను భక్తిశ్రద్ధలతోనూ జరుపుకోవాలని పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని మండపాల వద్ద జాగ్రత్తగా ఉంటూ పోలీసు వారికి సహకరిస్తూ నవరాత్రులు జరుపుకోవాలని ఆయన అన్నారు.

## పామూరు పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

### జిల్లా ఎంపిటిసి సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ ప్రజలకు మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు పట్టణ జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ వినాయక చవితి సందర్భంగా పామూరు పట్టణంలో ప్రజలందరూ తొలి పూజ విగ్నేశ్వర పూజ అని గణనాథుని ఆశీస్సులు ఉండాలని క్షేమ ధైర్య ఆరోగ్యాలు సకల సంపదలు సిద్ధించాలని సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు విఘ్నేశ్వరుని అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి విజయాల కలగాలని ఆయన అన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మెంట నరసింహారావు అంచురి వెంకటరెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): నూతన వివాహ దంపతులను పామూరు పట్టణ యువత అధ్యక్షులు మెంట నరసింహారావు మరియు గోపాలపురం టిడిపి నాయకులు అంచురి వెంకటరెడ్డి కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేసి నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన....

### కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు మీ కుటుంబ ప్రగతికి మీ లక్ష్యాలకు ఎటువంటి విఘ్నాలు కలగకుండా గణపతి మిమ్మల్ని అనుగ్రహించాలని కోరుకుంటున్నాను అని వాడ వాడలా మండపాలు నెలకొల్పి భక్తిశ్రద్ధలతో ఆనంద ఉత్సవాలతో గణేష్ ని పూజిస్తూ ప్రజలకు సకల శుభాలు కలగా చేయాలని ఆ వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## కచ్చితంగా నిబంధనలు పాటించవలసిందే





ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి రవిచంద్ర అన్నారు. మంగళవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో అన్ని మతాల పెద్దలతో పాటు శాంతి సంఘ కమిటీ సభ్యులు, వినాయక చవితి ఏర్పాట్ల నిర్వాహకులు, పుర ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులతో డీఎస్పీ రవిచంద్ర తహసిల్దార్ స్లీవ జోజి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డి.ఎస్.పి పాల్గొని మాట్లాడారు. గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని వినాయక చవితి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆచరించాల్సిన నిబంధనలను వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో తో పాటు ఎస్సైలు రెవెన్యూ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## మదర్ థెరెసా గారి జీవితం మనందరికీ ప్రేరణ.




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : మదర్ తెరిసా జీవితం ప్రపంచ మానవాళికి ఒక ప్రేరణ కావాలని ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ ప్రిన్సిపల్ షేక్ ఇమామ్ ఈరోజు పాఠశాలలో నిర్వహించిన మదర్ తెరిసా జయంతి కార్యక్రమములో పాల్గొంటూ అన్నారు. ముందుగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా 1910 వ సంవత్సరం అక్టోబర్ 26వ తేదీన జన్మించారని,పేదవారికి, అనాథలకు, రోగులకు సహాయం చేయడం ఆమె జీవిత ధ్యేయమని, ఆమె భారతదేశానికి వచ్చి కలకత్తాలో సేవా కార్యక్రమాలు ప్రారంభించారని. మిషనరీస్ ఆఫ్ చారిటీ అనే సేవా సంస్థను స్థాపించి ప్రేమ, కరుణ, సహనంతో మానవత్వానికి మార్గదర్శకులరాలయ్యారని పేర్కొన్నారు. నిర్మల్ హృదయ్ మరియు శిశు భవన్ వంటి సంస్థలను స్థాపించి ఎందరో అనాథలను అభాగ్యులను అక్కున చేర్చుకోవడం జరిగింది. 1997లో ఆమె పరమపదించారు కానీ ఆమె సేవలు ఎప్పటికీ మరవలేవు. ఆమెకు నోబెల్ శాంతి బహుమతి సహా అనేక గౌరవాలు ఆమెను వరించాయని అందుకే ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సాయి బాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం లో విలేకర్ గా పని చేస్తున్నా, సోషల్ మీడియా రంగం లో తనవంతు ప్రజల సమస్య లపై పోరాడుతున్న, గోగులముడి సాయి బాబు కి గన్నవరం నియోజకవర్గం జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ మెంబెర్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# యూరియా కోసం రైతులు బారులు

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ లో పిఎసిఎస్ వద్ద పెద్దఎత్తున రైతులు రాత్రి నుండి క్యూ లో నిల్చొని యూరియా కోసం ఉన్నారు,మండల పరిధిలో చుట్టు పక్కల ఉన్న తండాలో రైతులు యూరియా కోసం పడిగాపులు గత వారం రోజుల దగ్గర నుండి వస్తూ పోతూ ఉన్న తమకు కావలసిన యూరియా బస్తాలు మాత్రం రావట్లేదు ఇలానే కొనసాగితే వేసిన తమ పొలాలతో పాటు మక్కలు , పత్తి పంటలు పండే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఈరోజు యూరియా బస్తాలు వస్తాయని సమాచారం తో పెద్ద సంఖ్యలో రైతులు ,మహిళలు లైన్ లో రాత్రి నుండి అక్కడే వేచి చూస్తునారు , నాట్లు వేసినపట్టినుండి తమ పొలాలకి యూరియా వేయలేదని మళ్ళీ ఇపుడు యూరియా వేయకుంటే పొలాలు పండే పరిస్థితి లేదని వ్యవసాయ అధికారులు యూరియా బస్తాలు సరిపడ అందించాలని కోరారు , ఇలా ఒకవైపు రైతులు ,మహిళలు బస్తాల టోకెన్ ల కోసం లైన్లో ఉండగా వ్యవసాయ అధికారులు మరియు పోలీసులు రైతులకు టోకెన్ ల కోసం ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సమన్వయం చేస్తూ ఎపటికపుడు రాత్రి దగ్గరనుండి పలు సూచనలు చేస్తున్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం కోసం డిమాండ్.

:నిన్నటిరోజు కూకట్పల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ మెంబెర్ అయిన న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు దాడికి గురైన నాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ లక్షెట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి రోడ్డుపైకి వచ్చి నినదించారు ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్యన్న,జెనెరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షుడు నలినికాంత్,న్యాయవాది శ్రీమతి పద్మ సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమరెడ్డి, కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్,గాండ్ల.సత్యనారాయణ,నగురు రవీందర్ ,చుంచు తిరుపతిస్వామి,సదాశివ,రెడ్డిమల్ల ప్రకాశం మరియు శ్రీమతి సజని తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం : యార్లగడ్డ




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ద్వారా దేశంలోనే విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో యువత కు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్, దివ్యాంగా అభ్యర్థులకు వయోపరిమితిని సడలించి వారికి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగం ముందుకు వెళుతుందని నమ్మిన మంత్రి లోకేష్ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలకు నూతన వెలుగులు తెస్తున్న లోకేష్ కృషి ని కొనియాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో 13 డిఎస్సీలు నిర్వహించి 1.802 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులకు తోడు, ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీ లు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన సంగతిని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అధిక శాతం చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని యార్లగడ్డ వివరించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉందన్న విషయం గణాంకాలు పరిశీలిస్తే వెల్లడవుతుందన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 14 నెలల కాలంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించినట్లు చెప్పారు. 700 కోయ భారతి టీచర్ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ సేవలను పునరుద్ధరించినట్లు యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని యువత బాగుపడటం ఇష్టం లేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీను ఆపేందుకు కోర్టుల్లో 24 కేసులు వేయించారని అవన్నీ తట్టుకొని డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసిన ఘనత లోకేష్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చివరి వరకు సాగదీసి 2024 ఎన్నికలకు ముందు 6100 పోస్టులకు డిఎస్సి విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని జగన్ వైఖరి పై ధ్వజమెత్తారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం, యువత బాగుపడటం జగన్మోహన్ రెడ్డికి సుతరాము ఇష్టం లేదని విమర్శించారు. అనుక్షణం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే విధంగా కుట్రలతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు పిలుపునిచ్చారు

## ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ నివాసంలో ఈడీ సోదాలు



న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ మాజీ ఆరోగ్యమంత్రి, ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ సహా ఇతరుల నివాసాలపై సోదాలు కొనసాగుతున్నాయని ఇడి వర్గాలు మంగళవారం తెలిపాయి. దేశ రాజధాని అంతటా 13 ప్రాంతాల్లో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నారని అన్నారు. ఢిల్లీలోని మునుపటి ఆప్ ప్రభుత్వం ఆరోగ్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన అవినీతి కేసుకు సంబంధించి ఈ చర్యలు తీసుకున్నట్లు ఈడి తెలిపింది. ప్రధాని విద్యా అర్హత వివాదంపై నుండి దృష్టిని మళ్లించేందుకు ఈడి సోదాలు చేపడుతోందని ఢిల్లీ మాజీ విద్యామంత్రి, సీనియర్ ఆప్ నేత మనీష్ సిసోడియా మండిపడ్డారు. "నిన్న .. దేశం మొత్తం మోడీ డిగ్రీ గురించి ప్రశ్నలు లేవనెత్తింది. డిగ్రీ గురించి వాస్తవం బయటకు వచ్చినపుడు, దృష్టిని మళ్లించడానికి, ఈరోజు సౌరభ్‌భరద్వాజ్‌పై ఈడి దాడులు జరుగుతున్నాయన్న ప్రశ్న స్పష్టంగా ఉంది. మోడీ డిగ్రీ నకిలీదా కానీ ఆ ప్రశ్నకు సమాధానం చెప్పే ధైర్యం లేదు. అందుకే ఆప్ నేతలపై దాడులు ప్రారంభమయ్యాయి" అని సిసోడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈడి ఆరోపించిన స్కామ్ జరిగిన సమయంలో భరద్వాజ్ మంత్రి కూడా కాదని, దీని అర్థం వారి డిగ్రీ నకిలీ అయినట్లే, ఈ కేసులు కూడా నకిలీవే అని అన్నారు. ఈ కేసులన్నీ నకిలీవి అనేందుకు ప్రత్యక్ష సాక్ష్యం మరో సీనియర్ ఆప్ నేత సత్యేందర్ జైన్‌పై కేసులని అన్నారు. "సత్యేందర్ జైన్‌ను మూడేళ్ల పాటు జైలులో ఉంచారు. సిబిఐ మరియు ఈడి పగలు రాత్రి శోధించాయి. కానీ ఎటువంటి ఆధారాలు గుర్తించలేకపోయాయి" అని అన్నారు.ఐ

## జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. నలుగురు మృతి.. ఇళ్లులు ధ్వంసం



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ బీభత్సం సృష్టించింది. దోడాలో మేఘావృతం కారణంగా ఒక్కసారిగా ఆకస్మిక వరదలు సంభవించాయి. నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. పది ఇళ్లులు ధ్వంసమయ్యాయి. ఆగస్టు 27 వరకు జమ్మూ డివిజన్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. ఇటీవలే కథువా, కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్ జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇది మరువక ముందే మరొకసారి ఆకస్మిక వరదలు హడలెత్తించాయి. కథువా, సాంబా, దోడా, జమ్మూ, రాంబన్, కిష్త్వార్ జిల్లాలతో సహా జమ్మూ ప్రాంతంలోని అనేక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఈ క్లౌడ్ బరస్ట్ జరిగింది. ప్రతికూల వాతావరణం దృష్ట్యా జమ్మూ డివిజన్ అంతటా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూసివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొండచరియలు విరిగిపడటం, రాళ్ళు విరిగిపడటం వంటి కారణాలతో ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు. దోడాలోని ఒక కీలక రహదారి కొట్టుకుపోయింది. ఇక తావి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. అనేక నదులు, వాగులలో నీటి మట్టం ఇప్పటికే ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. రాత్రికి మరింత పెరుగుదల ఉంటుందని అధికారులు తెలిపారు. దుర్బల ప్రాంతాల్లో రెస్క్యూ, రిలీఫ్ బృందాలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. వారాంతంలో జమ్మూలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. 24 గంటల్లో 190.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వందేళ్లలో ఆగస్టు నెలలో ఇది రెండవ అత్యధిక వర్షపాతం. ఆగస్టు 5, 1926న 228.6 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. రెండవ అత్యధిక వర్షపాతం ఆగస్టు 11, 2022న 189.6 మి.మీ. నమోదైంది. ఇటీవల 190.4 మి.మీ వర్షపాతం రికార్డ్ సృష్టించింది.

## బీహార్ ఎన్నికల ముందే బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎంపిక.. కసరత్తు ప్రారంభం!



న్యూఢిల్లీ : త్వరలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. అయితే ఈలోపే బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. బీహార్ ఎన్నికల షెడ్యూల్ రాకముందే కొత్త అధ్యక్షుడిని నియమించాలని హైకమాండ్ భావిస్తున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికలు పూర్తికానున్నాయి. అనంతరం బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకాన్ని కూడా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ప్రస్తుతం జేడీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పలుమార్లు పదవీకాలం పొడిగింపబడింది. దీంతో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఆలోచన కలిగి ఉంది. అంతకంటే ముందే ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక వంటి కీలక రాష్ట్రాల్లో కొత్త రాష్ట్ర అధ్యక్షులను నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ జాతీయ మండలి సభ్యుడిగా.. గుజరాత్ నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికవుతారు. అనంతరం కొత్త అధ్యక్షుడి నామినేషన్ పత్రాలకు ప్రతిపాదకులుగా వ్యవహరించడానికి వీరిద్దరూ అర్హులు అవుతారు. అయితే కొత్త జాతీయ అధ్యక్షుడి ఎంపిక కుల, ప్రాంతీయ లేదా సామాజిక సమీకరణాల ఆధారంగా జరగకూడదని పార్టీ నాయకత్వం ఆలోచిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. పార్టీని బలోపేతం చేసే వ్యక్తిని మాత్రమే ఎంపిక చేయనున్నట్లు సమాచారం. జాతీయ స్థాయిలో సంస్థాగతంగా మంచి అనుభవం ఉన్న సీనియర్ నేతకు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఐ

## మీది బిచ్చపు బతుకు.. ఓట్లకోసం టోపీలు పెట్టుకుని ఇఫ్తార్ విందులకు వెళ్తారు..

**హైదరాబాద్, :** ఇటీవల టీపీసీసీ చీఫ్ చేసిన వ్యాఖ్యలతో తెలంగాణలో రాజకీయాల్లో హీటు పెరిగింది. ముఖ్యంగా బండి సంజయ్కాం, గ్రెస్ పీసీసీ అధ్యక్షుల మధ్య మాటల ఘర్షణ మీడియా ఫోకస్‌లోకి వచ్చింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇటీవల ఇచ్చిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల పరిపాటిపై తీవ్ర చర్చలను రేకెత్తిస్తున్నాయి. బండి సంజయ్ మాట్లాడుతూ.. మీది బిచ్చపు బతుకు. ఓట్ల కోసం టోపీలు పెట్టుకుని ఇఫ్తార్ విందులకు వెళ్తారు అని పీసీసీ అధ్యక్షుని పై విమర్శలు చేశారు. ఆయన జీవిత రాజకీయాలలో కనీసం వార్డ్ మెబర్ స్థాయి నుండి పోటీ చేసి గెలుస్తే, ఓటు చోరీ వంటి విషయాలు తెలిసేవని వ్యాఖ్యానించారు. కాగా, పీసీసీ అధ్యక్షుని వ్యాఖ్యలు కరీంనగర్ పార్లమెంట్ ప్రజలను అవమానపరిచే విధంగా ఉన్నాయని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ హామీలను ప్రజలు అడుగుతారన్నారని, కానీ దీనికి వ్యతిరేక వ్యూహాలను అమలు చేస్తున్నారు అని బండి సంజయ్ విమర్శించారు. ఎన్నికలు వున్నా లేకున్నా, మేము హిందువుల అండగా ఉంటున్నాం. తెలంగాణలో హిందూ ఓటు బ్యాంక్ ని తయారు చేస్తామని అని ఆయన పేర్కొన్నారు. ఇంకా, రోహింగ్యాలు 2014కు ముందు దేశంలోకి వచ్చినట్లు, కొన్ని రాష్ట్రాల్లో బీఆర్ఎస్, మమత నేతల పాలనలో ఆశ్రయం పొందిన విషయాలపై ఆయన టచ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, బీసీ రిజర్వేషన్లను అడిగితే ముస్లిం రిజర్వేషన్లు ఇచ్చారు అని మండిపడ్డారు.అంతేకాక, వినాయక చవితి ఉత్సవాలు కూడా సరిగ్గా జరుపుకోలేని పరిస్థితి ఉందని, ప్రజలకు లేని ఇబ్బంది ప్రభుత్వానికి ఎందుకు అనే ప్రశ్నను కూడా బండి సంజయ్ ప్రశ్నించారు.

# బ్లేడ్ పట్టి శస్త్రచికిత్సలు చేస్తున్న రోబోలు

రజనీకాంత్ నటించిన రోబో సినిమాలో ఆపరేషన్ థియేటర్‌లో డెలివరీ చేస్తున్న హ్యూమనాయిడ్ రోబో సన్నివేశం ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించింది. సినిమాల్లోనే కాదు.. వాస్తవ ప్రపంచంలోనూ రోబోలు సర్జరీలను చకచకా చేస్తున్నాయి. అన్నింటా మనం అన్నట్టు ఈ విషయంలో భారత్ సైతం

### తగ్గేదేలే అంటోంది.

వైద్య పరిశ్రమ అంచనాల ప్రకారం భారత్‌లో ఇప్పటివరకు రోబోలు సహాయకులుగా 1,50,000 కంటే ఎక్కువ శస్త్రచికిత్సలు జరిగాయి. అంతేగాక పూర్తిగా రోబోటిక్ శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు మన వైద్యులు. ప్రస్తుతం మన దేశంలో 1,000 మంది సర్జన్లు ఏటా 12,000 కంటే ఎక్కువ రోబోటిక్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారంటే ఆశ్చర్యంవేయక మానదు.

### విదేశీ రోగులకూ సేవలు..

ఫలితాలను అంచనావేసే ప్రిడిక్టివ్ అనలిటిక్స్, వ్యక్తులనుబట్టి చికిత్సా మార్గాల ద్వారా ఆరోగ్యాన్ని, ఆరోగ్య సంరక్షణ నిర్ణయాలను మెరుగుపర్చడం, రోగనిర్ధారణ కచ్చితత్వం ద్వారా శస్త్రచికిత్సా విధానాల సామర్థ్యాన్ని కృత్రిమ మేధ పెంచుతోందని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. శస్త్రచికిత్స సమయాలను ఏఐ దాదాపు 15 శాతం తగ్గించగలదని అంటున్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సల కోసం వచ్చే విదేశీ రోగులకు గమ్యస్థానంగా భారత్ అవతరిస్తోంది. యూఎస్, యూరప్ వంటి దేశాలతో పోలిస్తే వైద్య ఖర్చులు మనదగ్గర కనీసం 50 శాతం తక్కువ. అమెరికా, యూకే, నైజీరియా, కెన్యా, సౌదీ అరేబియా, ఉజ్బెకిస్తాన్, ఒమన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా నుండి ఎక్కువ మంది రోగులు భారత్‌కు వస్తున్నారు. భారతదేశ సర్జికల్ రోబోటిక్స్ మార్కెట్ ప్రస్తుతం రూ.7,830 కోట్లకుపైగా ఉంది. 2030–31 నాటికి దాదాపు రూ.34,800 కోట్లకు చేరుతుందని అంచనా.

### సంక్లిష్ట విధానాల్లో సౌలభ్యం

గుండెకు సంబంధించినవి, క్యాన్సర్ (ఆంకాలజీ), ఆర్థోపెడిక్స్, వెన్నెముక, నరాల సంబంధమైనవి, జీర్ణాశయం, గైనకాలజీ, యూరాలజీ, జనరల్ సర్జరీ వంటి సంక్లిష్టమైన ప్రక్రియల కోసం రోబోటిక్ శస్త్రచికిత్సలను ఆసుపత్రులు నిర్వహిస్తున్నాయి. వివిధ రకాల సంక్లిష్ట విధానాలను నిర్వహించడానికి సంప్రదాయ పద్ధతులకు మించిన సౌలభ్యం, కచ్చితత్వం, నియంత్రణను రోబోటిక్స్ అందిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### ఇలా చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక శస్త్రచికిత్సా వ్యవస్థలలో.. భారత్‌లో ఎక్కువగా ఉపయోగిస్తున్నది 'డా వించీ సర్జరీ విధానం'.




ప్రపంచ వ్యాప్తంగా ఈ విధానం ద్వారా సుమారు 8 లక్షల సర్జరీలు జరిగాయట. మనదేశంలో నిర్వహించే అత్యంత సాధారణ క్లినికల్ రోబోటిక్ సర్జికల్ వ్యవస్థలో కెమెరా ఆర్మ్, శస్త్రచికిత్సా పరికరాలతో కూడిన యాంత్రిక చేతులు (మెకానికల్ ఆర్మ్) ఉంటాయి. శస్త్రచికిత్స చేసే టేబుల్ పక్కన కంప్యూటర్ కన్సోల్‌లో కూర్చుని ఈ యాంత్రిక చేతులను సర్జన్ నియంత్రిస్తారు. త్రీడీ వ్యూలో పెద్దగా, అధిక స్పష్టతతో శస్త్రచికిత్స చేపట్టే భాగాన్ని ఈ కన్సోల్ చూపుతుంది.

### మెరుగైన ఫలితాలు..

అత్యవసరం కాని శస్త్రచికిత్సలకు రోబోటిక్స్ విభిన్న ప్రయోజనాలను అందించగలవని వైద్యులు అంటున్నారు. గాయం చుట్టుపక్కల కణజాలాలకు నష్టం తగ్గించేలా శస్త్రచికిత్సను కచ్చితంగా నిర్వహించడం ఇందులోని ప్రత్యేకత. రోబోటిక్స్‌తో మరో ప్రయోజనం ఏమిటంటే మరింత నియంత్రణ, స్పష్టంగా చూసే వీలు ఉండడంతో సంక్లిష్ట, వీలుకాని భాగాలనూ చేరుకోవచ్చు. అధిక సామర్థ్యం, శస్త్రచికిత్స తదనంతరం ఖర్చులు తగ్గడం, ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉండటం, ఔషధ మోతాదు తగ్గడం తదితర ప్రయోజనాలు ఉండడంతో ఈ ప్రక్రియ దేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది.

### ఖరీదైన వ్యవహారమే

రోబోటిక్ సర్జరీలకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ.. ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి చేయాల్సిన ముందస్తు పెట్టుబడి ఆసుపత్రులకు ఆందోళన కలిగిస్తోంది. రోబోటిక్ సర్జరీలలో చార్జీలు కేసును బట్టి.. ప్రధానంగా శస్త్రచికిత్స రకాన్ని బట్టి మారతాయి. డా వించీ రోబోటిక్ సర్జరీకి అవసరమైన యంత్ర పరికరాల విలువ సుమారు రూ.14 కోట్ల నుంచి గరిష్ఠంగా 20 కోట్ల వరకు ఉంటుందట. వార్షిక నిర్వహణ వ్యయాలు రూ.87 లక్షల నుంచి రూ.1.3 కోట్ల వరకు ఉంటాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. ఖరీదైన వ్యవహారం కాబట్టి చిన్న ఆసుపత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వీటి వినియోగం ప్రశ్నార్థకమేనని చెబుతున్నాయి. ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, మెరిల్ లైఫ్ సైన్సెస్, రిలయన్స్ ప్రమోట్ చేస్తున్న యాడ్‌వర్బ్ టెక్నాలజీస్, మెడ్‌ట్రానిక్ వంటి కంపెనీలు ఈ అడ్డంకిని తొలగించడానికి భారీ అడుగులు వేస్తున్నాయి. అయితే రోబోటిక్ సర్జరీలపట్ల ప్రజల్లో అవగాహన పరిమితంగా ఉండడం, సమగ్ర బీమా కవరేజ్ లేకపోవడం వల్ల రోగులకు అధిక భారం పడుతోంది. సుమారు 70 శాతం తక్కువ ఖర్చుతో సంప్రదాయ పద్ధతుల్లో శస్త్ర చికిత్సలకు వీలుండడం ఈ రంగం వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయన్నది నిపుణుల మాట. ఇన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ రోబోటిక్ సర్జరీలు పెరుగుతుండడం గమనార్హం.

### రెండో స్థానంలో దక్షిణాది..

దేశంలో సర్జికల్ రోబోల వినియోగంలో ఉత్తర భారతదేశంలోని ఆసుపత్రుల వాటా 35 శాతంగా ఉందని నివేదికలు చెబుతున్నాయి. ప్రధానంగా ఢిల్లీ–ఎన్ సీఆర్ ఈ విషయంలో ముందుంది. ఆ తర్వాతి స్థానంలో 30 శాతం వాటాతో దక్షిణ భారతం నిలిచింది.

# ఈ మారణహోమం ఆగేదెలా?

'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలే కదా...' అన్నాడు గ్రేటర్ నోయిడాలో భార్యను హత్యచేసిన తర్వాత విపిన్ భాటీ అనే యువకుడు. బహుశా హైదరాబాద్‌లోని మేడిపల్లిలో గర్భిణిగా ఉన్న భార్యను గొంతు కోసి చంపి, మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోసి మూసీ నదిలో పడేసిన మహేందర్‌రెడ్డిని అడిగినా... భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో రెండేళ్లపాటు భార్యను మానసికంగా, శారీరకంగా హింసించి తిండి కూడా పెట్టకుండా మాడ్చి ఆమె మరణానికి కారణమైన నరేశ్‌బాబును అడిగినా... పెళ్లయిన మూడు నెలలకే భార్యను ఊపిరాడకుండా చేసి చంపేసిన వరంగల్ జిల్లాలోని గణేశ్‌ను అడిగినా... మహబూబ్‌నగర్ జిల్లాలో భార్యను హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేసిన శ్రీశైలంను అడిగినా ఇదే చెబుతాడు. కేవలం రెండు మూడు రోజుల వ్యవధిలో వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఘటనలు సమస్య తీవ్రతను చాటుతున్నాయి. అదనపు కట్నం కోసమో, అనుమానంతోనో, తమకన్నా అధికంగా సంపాదిస్తున్నదనో భార్యల్ని హింసించడం, హతమార్చటం సర్వసాధారణంగా మారింది. అందుకే 'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలేగా...' అనగలిగాడు విపిన్. ఈ ఉదంతాలన్నిటిలో మధ్యవర్తులు రాజీ చేశారని, అంతా బాగానే ఉందనుకున్నామని, ఇంతలోనే ఘోరం జరిగి పోయిందంటూ తల్లి తండ్రులు బావురుమనటం చూస్తాం. ఒకపక్క ఐపీసీ సెక్షన్ 498–ఏ దుర్వినియోగానికి గురవుతున్నదంటూ పదేళ్ల క్రితం మొదలైన అలజడి పర్యవసానంగా 2014లో అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది. అటు తర్వాత అరెస్టులు తగ్గిపోయాయనీ, ఇది బాధిత మహిళలకు మరింత సమస్యాత్మకంగా మారిందనీ మహిళా సంఘాలూ, హక్కుల సంఘాలూ అభ్యంతరాలు చెప్పినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు 498–ఏ భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లో సెక్షన్ 85గా వచ్చిచేరింది. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) నివేదికల్లో ప్రస్తావించే వరకట్నం వేధింపు కేసుల సంఖ్య, వాటిల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలవుతున్న వైనం చూపి రాజీకి వీలున్న నేరం (కాంపౌండబుల్ అఫెన్స్)గా మార్చాలని గతంలో ప్రయత్నాలు జరిగినా మహిళా ఉద్యమాలతో కేంద్రం వెనక్కి తగ్గింది. సమాజంలోనైనా, కుటుంబాల్లోనైనా మహిళలపై ఇలాంటప్పుడు నలుమూలల నుంచీ వచ్చే ఒత్తిళ్లు ఏ విధంగా ఉంటాయో అందరికీ తెలుసు. భర్త పూర్తిగా మారిపోయాడనీ, ఇకపై జాగ్రత్తగా మసలుకుంటాడనీ ఒత్తిళ్లు తెస్తే సులభంగా కరిగిపోయే భార్యలు కోకొల్లలు. భర్తపై కేసు పెట్టిందని చిన్నచూపు చూసే సమాజం, ఎలాగోలా కాపురాన్ని నిలబెట్టుకోవాలని అయినవారు బతిమాలటం, చంటిపిల్లలతో కోర్టుల చుట్టూ తిరగకతప్పని స్థితి, ఒంటరి మహిళగా బతకటం కష్టమన్న



భయాందోళనలూ స్త్రీలు రాజీపడక తప్పనిస్థితిని కల్పిస్తున్నాయి. విచారణ పూర్తవుతున్న దశలో మాట మార్చటంవల్ల కేసులు వీగిపోతున్నాయి. దారుణ మేమంటే... కన్నకూతురిని హతమార్చాడన్న కోపం కూడా లేకుండా కొన్నిసార్లు తల్లితండ్రులు రాజీ పడుతున్నారు. డబ్బుల వల్లనో, బెదిరింపుల వల్లనో వెనక్కి తగ్గుతున్నారు. దేశంలో సామాజిక కట్టుబాట్లూ, సంప్రదాయాలూ మహిళల్ని కట్టిపడేసినంతగా మగవాళ్లను పట్టించుకోవటం లేదు. పర్యవసానంగానే ఈ హింసాత్మక ఘటనలు పదే పదే జరుగుతున్నాయి. జరుగుతున్న హింసతో పోలిస్తే పోలీస్ స్టేషన్లకూ, కోర్టులకూ వెళ్లే ఉదంతాల సంఖ్య అత్యల్పం. కులం పేరిట, మతం పేరిట 'పెద్దలు' రంగంలోకి దిగి భర్తను మందలించినట్టుగా, అతడు మారాడన్నట్టుగా చూపించి ఇకపై సమస్యలు రావని హామీ ఇస్తున్నారు. ఇప్పుడు కన్నుమూసిన యువతుల్లో అనేకులు ఆ నరకకూపాల్లోకి మళ్లీ ప్రవేశించి ప్రాణాలు కోల్పోయినవారే. ఇలాంటివి జరిగినప్పుడు గతంలో రాజీకి ప్రయత్నించిన 'పెద్దల్ని' కూడా బాధ్యులుగా చేరిస్తే తప్ప ఈ మారణ హోమం ఆగదు. దౌర్జన్యం చేయటం, హింసించటం చట్టం దృష్టిలో నేరం. ఆ నేరాన్ని పోలీసుల వరకూ పోనీయకుండా చేసి, నోళ్లు మూయించి రాజీకి ప్రయత్నిస్తున్న వారు కూడా నేరంలో భాగస్వాములే అని గుర్తించాలి. అసలు 2022 తర్వాత ఎన్‌సీఆర్‌బీ నివేదికలు కేంద్రం వెలువరించటం లేదు. కనీసం పోలీసుల వరకూ వస్తున్న కేసుల గణాంకాలైనా తెలియక పోతే సమాజాన్ని పీడిస్తున్న సమస్యపై కఠిన చట్టాలతోపాటు ఇతరత్రా ఏం చేయాలో ఆలోచించటం ఎలా సాధ్యం? విపిన్ లాంటివాళ్లు భార్యల్ని హింసించడం మామూలే అన్న ధోరణికి పోవటాన్ని చూసైనా తీరు మార్చుకోవాలి. మౌనంగా ఉండిపోయి మనమంతా పరోక్షంగా ఆ నేరాల్లో భాగస్వాములమవుతున్నామని గుర్తుంచుకోవాలి.

# ఇదేనా పారదర్శకత! ఇదేనా 'నిష్పాక్షికత'?



"చట్టసభల్లో వాదోపవాదాలుండాలి, అవి లేకపోతే సభలు జీవంలేని రాతి భవనాలుగా మిగిలిపోతాయి" అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఆదివారం అఖిల భారత స్పీకర్ల సమావేశంలో షా ఈ వ్యాఖ్యలు చేశారు. సార్ చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కానీ, పార్లమెంటులో వీరు అనుసరిస్తోందేమిటి? మంద బలంతో ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న వారే ఇప్పుడు చట్టసభల్లో వాదోపవాదాలుండాలని సెలవిస్తున్నారు! అంతే కాదు "చట్టసభలు రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, ప్రజల సమస్యలను లేవనెత్తడానికి సభ నిష్పక్షపాత వేదిక కావాలి" అని కూడా షా ఆకాంక్షించారు. మరి ఈ నిష్పాక్షికత ఎందుకు కొరవడుతోంది? ప్రజాసమస్యలు చర్చించ కుండా సభలను వాయిదాలు వేస్తుందెవరు? కేంద్రంలో వీరు అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజల హక్కుల హననం అప్రతి హతంగా కొనసాగుతూనే ఉంది కదా. వాటి మాటేంటి? ప్రజాస్వామ్యానికి ఊపిరి చట్టసభలు. వాటిలో చర్చలు జరిగితేనే నిజానిజాలేమిటో ప్రజలకు తెలుస్తాయి. ప్రభుత్వం తీసుకోస్తున్న చట్టాల లోటుపాట్లేమిటో ఇక్కడ చర్చలు జరిగితేనే తెలుస్తాయి. కానీ విపక్ష పార్టీలు చర్చలకు పట్టుపడ్డం పాలకపక్షం దానికి ససేమిరా అనడం పరిపాటిగా మారి పోయింది. ఏవరికైనా పట్టువిడుపులుండాలి. కానీ, విపక్షాలు ఇచ్చిన అన్ని వాయిదా తీర్మానాలను బుట్టదాఖలు చేస్తూ చర్చకు ఆస్కారమివ్వనిది సర్కారు వారే కాదా! పైగా "విపక్షాలు దారి తప్పాయని పార్లమెంట్‌ను జరగనీయకుండా అడ్డం పడుతున్నాయి" అని వారిమీదకే నెపం నెట్టి చేతులు దులుపుకుంటున్నారు? ఫలితంగా ప్రజా సమస్యలపై చట్టసభలో చర్చలు జరగడం లేదు. కానీ వీధి పోరాటాలు మాత్రం జరుగుతున్నాయి. దీనివల్ల ప్రజలకు.. దేశానికి ఎలాంటి మేలు జరుగు తుంది? దానికి పాలకపక్షంగా మీ బాధ్యతెంత? పార్లమెంట్‌లో ఎంపీలు లిఖిత పూర్వకంగా అడిగే ప్రశ్నలకు, మంత్రులు ఇచ్చే జవాబుల్లో పస కనబడడంలేదు. అంతా యాంత్రికంగా, మొక్కుబడిగా జరుగుతు న్నట్టు కనపడు తోంది. నిజానికి గత కొద్ది సంవత్సరాలుగా పార్లమెంట్‌లో అద్భుతమైన ప్రసంగాలు కానీ, చర్చలు కానీ జరిగిన దాఖలాలు లేనేలేవు. ఒకప్పుడు హేమాహేమీలైన నేతలు మాట్లాడుతుంటే మీడియా, అతిథుల గ్యాలరీలు కిక్కిరిసిపోయి కనిపించేవి. ఇప్పుడు పార్లమెంట్ గ్యాలరీలు మీడియా ప్రతినిధులు కూడా లేక వెలవెలబో తున్నాయి. అందుకే చట్టసభలు ఒక ప్రహసనంలా మారిపోయాయి. విపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాల పాలనను గవర్నర్ల ద్వారా స్తంభింజేయడం మొదలు పహల్గాం ఉగ్రదాడి, బీహర్ 'సర్', కర్నాటక ధర్మస్థల వ్యవహారం, ఇప్పటికీ రావణకాష్టంలా రగులుతున్న మణిపూర్ గురించి కానీ, ఆర్టికల్ 370 రద్దు విషయం కానీ, రైతు, కార్మిక వ్యతరేక చట్టాలు కానీ.. ఇలా ఒకటేమిటి? ఇప్పటి "పదవీచ్యుతి" బిల్లు సహా ఏ అంశాలను చర్చకు పెట్టారు? ఎన్ని సార్లు విపక్షాల ప్రశ్నలకు బాధ్యతగా సమాధానమిచ్చారు? ఇలా చెబుతూపోతే కొండవీటి చేంతాడంత జాబితా అవుతుంది. పహల్గాం ఉగ్రదాడి, తదనంతర ఆపరేషన్ సిందూర్‌తోపాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను, ఉగ్రవాదాన్ని ఒంటరిపాటు చేయడానికి వివిధ పార్టీల నేతలను దేశదేశాల్లో తిప్పిన సర్కారు ఈ దేశ ప్రజలకు వివరించడానికి మాత్రం పార్లమెంటును సమావేశ పర్చలేకపోయింది? ఇదేనా పారదర్శకత! ఇదేనా 'నిష్పాక్షికత'? వాస్తవానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏ అంశంపైన అయినా సరే చర్చకు ప్రభుత్వం భయపడ కూడదు. బాధ్యతగా చర్చకు అవకాశమివ్వాలి. ప్రశ్నలకు సమాధానమివ్వాలి. విమర్శలను స్వీకరించాలి. సభ ఆమోదం పొందాలి. కానీ, ఈ ప్రభుత్వం భయపడుతోంది. అధిక సంఖ్యాక సభ్యులు తన పక్షాన ఉండి కూడా ఆందోళన చెందుతోంది? చర్చలను అనుమతించేందుకు నిరాకరిస్తోంది. ఎందుకు? అనుమతిస్తే ప్రజలకు సత్యాలు వెల్లడవుతాయని సర్కార్ జంకుతోందా? చర్చలకు అవకాశం లేని పార్లమెంటు శకంలోకి భారత్ ప్రవేశించిందా? అన్న అనుమానం కలుగుతోంది. ఇదే నిజమైతే ప్రజాసమస్యల పరిష్కారానికి అవసరమైన చట్టాలు, నిర్ణయాలు చేయాల్సిన చట్టసభలు నిర్జీవ రాతిభవనాలుగానే మిగిలిపోతాయి.

